Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

Vol. 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 26 10 1944 No 167

కోనిగ్సుబర్గువైపు సోవియటు పురోగమనం

ఆధునికయంత్రాలతో జర్మనుల ప్రబలనిరోధం

మాస్కో, అక్టోబరు 24: తూర్పుప్రష్యా ఉత్తరభాగంలో నీమెన్ నదిపొడుగునా సోవియటుసేనల యుద్ధం సాగుచున్నదనియు యిక్కడి జనరలు బాగ్రామియాన్ ప్రథమ బాల్టిక్ సేనతను బలాన్నంతా కేంద్రీకరిస్తున్నదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు.

అసంఖ్యాకమగు బలాలు ఒకముఖ్యమైన పారిశ్రామిక పట్టణంద్వారా ఆవధికి జర్మన్ భాగములోనున్నవి.

తూర్పు"ప్రష్యాలో ముట్టడులు సాగిస్తున్న ఎర్రసైన్యానికి అన్ని స్థలాలలో జర్మనులు ఉన్మత్తంగా నిరోధిస్తున్నారు. జర్మనులు అత్యంత ఆధునిక ఆయుధాలను కింగ్ టైగరు టాంకులనుండి, కొత్తరకం మరఫిరంగులు, తుపాకులు, శతఘ్నులు వాడుతూ రష్యను ఫిరంగిదళాల బలమును ఎదుర్కొంటున్నారు.

మెకలవంటి యస్. యస్. జర్మను సేనలు చావుకైనా సిద్ధమై వెనుకంజవేయకుండా పోరాడుచుండాలనే ఉత్తరవులతో పోరాటానికి పంపబడుచున్నవి.

సోవియట్లు ఒక పెద్దఊపుతో తూర్పు ప్రష్యా ముఖ్యపట్టణమగు కోనిగ్సబర్గుపై విజృంభిస్తున్నారు. ఇటర్బర్గుకు వెళ్లే ముఖ్యరైలు, రోడుమార్గాలను ఛేదించే ఉద్దేశ్యంతో రష్యనులు ఆగ్నేయదిశ నుండి తోసుకొని వస్తూఉండబట్టి యుద్ధం గుంబెనెన్ పొలిమేరలు సమీపించినది. సోవియటు దండయాత్రసేనలు కోనిగ్సుబర్గుపట్టణానికి 8రి మైళ్లలో నున్నవి.

జర్మన్ శ్రేణి విచ్ఛేదం

నీమెన్, టిల్సిట్ శ్రేణిలో నుట్టడులు సాగిస్తున్న పెద్ద రష్యన్ బలాలు జర్మను సేనల ఎడమ పార్శ్వానికి ముప్పు కలిగిస్తున్నవి. మాగినోరక్షణ శ్రేణివంటి మాదు అంతస్తుల దుర్గశ్రేణులను ఎర్రసైన్యం యిక్కడ ఛేదించి చొచ్చుకొని పోతున్నది. జర్మనుల కేలాటి వ్యవధి నొసగకుండా కోనిగ్సుబర్గు చేర రష్యనులు యోచిందుచున్నారు.

ఉత్తర ట్రాన్సిల్వేనియాలోని జర్మను లు వూర్తిగా చుట్టనుట్టబడియున్నారని తోచుచున్నది.

కిలారి ఆక్రమణ

ఫినిష్ స్వీడిష్ సరిహద్దులో గల కిలారి అను స్థలమును ఫిన్నులు ఆక్రమించారని ఫిన్నిష్ రేడియో నేడు ప్రకటించెను.

లోకోద్ధరణ సంఘం

ఇద్దరు భారతీయోద్యోగులు

న్యూఢిల్లీ, అక్టోబరు 24: అమెరికా వ్యవసాయశాఖలో ఆర్థికవేత్తగ వ్యవహరించిన గోగటేగారినీ, జాతీయ యుద్ధరంగ డెప్యూటీ డైరక్టరు సి. ఎ. నూర్మా గారిని లోకోద్ధరణసంఘ పరిపాలనకు సంబంధించిన ఉద్యోగాలలో వేశారని తెలుస్తోంది. లోకోద్ధరణసంఘంలో కొంతమంది భారతీయులను ఉద్యోగులుగ నియమించునియమయై ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారనీ సింగపూర్, బర్మా, మలయాలకు సంబంధించిన 8 గురిపేర్లు పంపినామనీ సర్ ఆజీజుల్ హక్ గారు గత అసెంబ్లీ సమావేశంలో చెప్పివున్నారు.

కోర్టులో చెప్పుదెబ్బలు

కాన్పూరు, అక్టోబరు 24: జిల్లా ముస్లిమ్ లీగ్ అధ్యక్షులూ, కాన్పూరు మున్సిపల్ బోర్డు సభ్యులూ అయిన ముస్తాఫా హుసేన్ నాజర్ భోగిపూర్ సబ్ డివిజనల్ ఆఫీసరుఎదుటవాదిస్తూవుండగా 75 ఏండ్ల ముదుసలి ఆలీషేర్ ఖాను గారు అతనిని చెప్పుతీసుకు కొట్టటంవల్ల కోర్టువారి కార్యక్రమానికిఅభ్యంతరం కలిగింది. అందువల్ల కోర్టు ధిక్కారనేరానికి అతనికి రూ. 200/- జరిమానా, తప్పితే ఒక నెల కఠిన ఖైదూ విధించారు.

చాంగ్‌కైషేక్

చైనా ఏకైకనాయకుడుకాడు

చైనాలో విభేదాలు : డెయిలీ ఎక్సుప్రెస్ విమర్శ

లండను, అక్టోబరు 23:"చైనాలో చెలరేగియున్న మహత్తర అనైకమ్యమే అక్కడ జపానువారి జయప్రదమైనఎదురు దెబ్బలకు మూలకారణం" అంటూ 'డెయిలీ ఎక్సుప్రెస్' పత్రిక మంగళవారంనాటి ప్రొద్దుటి సంచికలో ఒక సంపాదకీయం వ్రాసింది దాని తరువాయి ఇట్లావుంది: "నేటి నలుగురు పెద్దల్లో చైనాకూడ ఒకటి అనే ఊహాకల్పన చెక్కుచెదరకుండా సాగిపోతూనేవుంది రూజ్వెల్టు అమెరికా తరపున మాట్లాడుతూవున్నట్లుగానే, స్టాలిను రష్యాతరపున ప్రసంగిస్తూవున్నట్లుగానే, చర్చిల్ బ్రిటిషు సామ్రాజ్యం తరపున సంభాషిస్తూ వున్నట్లుగానే చియాంగ్‌కైషేకు చైనా తరపున మాట్లాడుతూ వున్నాడనే ఇంకా భావింపబడుతున్నాడు. దురదృష్టవశాత్తు అది వట్టికల్పన, వట్టి కట్టుకథమాత్రమే. నిజానికి చూడబోతే చియాంగ్‌కైషేకు నేనాని చెప్పుచేతల్లోవుండి ఆయన ఆజ్ఞలకు లోబడివుండేది చైనాలో ఏరోజ స్వల్పభాగం మాత్రమే."

చివరకు చుంకింగులోకూడ చియాంగ్ వైఖరిలో ప్రజలు అసమ్మతిగానే వున్నారనీ, కలతలూ విభేదాలూ బాగా పొడసూపివున్నాయనీ, ఇప్పుడు అగ్రస్థానానికి వస్తున్నవారు ప్రజాస్వామిక ప్రతిపక్షులుగానూ, మిత్రమండలి ప్రతిపక్షులుగానూ ప్రఖ్యాతిగాంచినట్టి చెన్‌సోదరులనీకూడా ఆ పత్రిక నిరూపించింది. చైనా దేశం ఏకవ్యక్తి ప్రభుత్వానికి అలవిమాలిన ఒక బ్రహ్మాండదేశమనీ, అక్కడ బహుశా ఏదో ఒకవిధమైన ఫెడరల్ ప్రభుత్వం ఏర్పరిస్తే మంచిదనీ సలహాయిస్తూ ఆఖరుకు ఆ పత్రిక తన సంపాదకీయం ఇట్లా ముగించింది:

"తనసాంతనాయకత్వంక్రింద చైనా దేశాన్నంతటినీ ఐకమత్యానికి తేవడానికై చియాంగ్ కైషేకుసేనాని చేసిన భగీరథ ప్రయత్నాలు యావత్తూ విఫలమయి పోయినట్లు ఇప్పుడు అంగీకరించక తప్పదు."

బొంబై కాంగ్రెసు వాదుల సమావేశం

బొంబై, అక్టోబరు 24: నిర్మాణ కార్యక్రమమునుగూర్చి ఆలోచించుటకు బొంబైగుజరాత్, మహారాష్ట్రి కర్ణాటక కాంగ్రెసువాదుల సమావేశం అక్టోబరు 28, 29 తేదీలలో బొంబైలో జరుగుతుంది. ముస్లిములు, ఇతర మైనారిటీ విద్యార్థులు, కార్మికులు, రైతులు, హరిజనులు, స్వచ్ఛందసేవకుల సంస్థలు, మహిళాసంస్థలతో సంబంధం ఏర్పాటు చేసుకోవటానికి నూతనమార్గాన్వేషణ చేస్తారు. 250 మంది వస్తారనుకుంటున్నారు. కాంగ్రెసుకు ఒక కట్టుదిట్టమైన నిర్మాణ కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు. ప్రస్తుత రాజకీయపరిస్థితుల పర్యావలోకనము గావించి మహాత్ముని ప్రయత్నాలకు మెప్పుతెలిపి ఆయన నాయకత్వంలో తమ అచంచల విశ్వాసాన్ని వెల్లడిస్తారు. కాంగ్రెసుశక్తుల నన్నిటినీ కేంద్రీకరించి కాంగ్రెసు కార్యక్రమాన్ని ఒక పుంతలో నడిపించటమే ఈ సమావేశసంకల్పము. అని బొంబైరాష్ట్రి కాంగ్రెసుసంఘ కార్యదర్శి పటేల్ గారు చెప్పారు.

నేటాలుభారతకాంగ్రెస్ కోరిక స్మట్సునిరాకరణ

శాసనసభ ఎదుట విజ్ఞప్తిగావింప నిర్ణయం

డర్బన్, అక్టోబరు 24: ఈనెల 30 తేది క్రొత్త ఆర్డినెన్సు ద్వితీయపాఠములు చర్చ ప్రారంభమగుటకు పూర్వము నేటాల్ భారతకాంగ్రెసు రాయబారకర్గమునకు దర్శనమొసంగ జనరల్ స్మట్సు నిరాకరించెను.

బాధ్యతగల ఒక మంత్రి యీ శాఖను పరిపాలించుచుండుటచే యిట్టి సమావేశమునకు యేర్పాటుచేయ వీలులేదని ఆయన నచెప్పుచున్నాడు. ముందుగైకొనదగిన చర్యలు సమకూడి ఆలోచించుటకు నేటాలు భారత కాంగ్రెసు కార్యసంఘమువారు నేటి సాయంత్రము సమావేశమగుచున్నారు. తమ అభిప్రాయములను వినవలెనని రాష్ట్రీయశాసనసభవారికి కార్యసంఘమువారు దరఖాస్తు పెట్టవచ్చును.

శాసనసభకు విజ్ఞప్తి గావింప నిర్ణయము

శాసనసభవారియెయటతమఅభిప్రాయమును తెలుపక్షినమతియొసగవలెనని రాష్ట్రీయ శాసనసభకు విజ్ఞప్తి పెట్ట నేటాలు భారతకాంగ్రెసువారు నిశ్చయించిరి.

ప్రభుత్వసభ్యునికి కాంగ్రెస్ అధ్యక్షుని లేఖ

డర్బన్, అక్టోబరు 24: నేటాల్ భారత కాంగ్రెసు అధ్యక్షుడగు ఏ. ఐ. కాజీగారు ప్రభుత్వ కార్యనిర్వాహక సభ్యుడును, సెలెక్టు కమిటీ సభ్యుడును అగు డి. ఇ. మిచ్చెలుగారికి లేఖ వ్రాయుచు యిట్లు చెప్పుచున్నారు:

ఆర్డినెన్సు ప్రిటోరియా ఒడంబడికకు ఉద్దేశ్యమునకు కేవలము విరుద్ధము. అది ప్రిటోరియా ఒడంబడిక ప్రతిబింబమని చెప్పుట వింతవాదము. ఐరోపీయుల ప్రతిఘటనవల్ల మీరు కలిగిన సందిగ్ధావస్థను, మీరు గావించిన ప్రయత్నములను భారతీయులు గుర్తించుచున్నారు. కాని ఆర్డినెన్సు ప్రిటోరియా ఒడంబడికకు అనుగుణముగా నున్నదని మీరు చెప్పుచున్నమాటలు యిందు విషయమై యిదివరలో మీరు గావించిన ప్రకటనలకు విరుద్ధముగా నున్నవి. ఉభయులు అంగీకరించిన ఆక్యుపేషనల్ కంట్రోలు ఆర్డినెన్సు ప్రిటోరియా ఒడంబడిక ప్రతిబింబమై యుండెను. మీరును, ఆడ్మినిస్ట్రేటరుగారును దానిని ఆమోదించి యుంటిరి దానిని తయారుచేసిన వారిలో మీరు గూడ ఒక్కరని మేము ఊహించుచున్నాము. ఇదిగాక దానిని ప్రచురింపవలెనని దేశాంగ మంత్రి ఉత్తరువు గావించుటచేత అది ప్రిటోరియా ఒడంబడిక కనుగుణమని ఆయన అంగీకరించినట్లు స్పష్టమగుచున్నది. దానిని సమర్థించుచు మీరు ధైర్యముగా ఉపన్యాసము లిచ్చియుంటిరి. దానిని అంగీకరింపవలసినదని అడ్మినిస్ట్రేటరు సలహాసంగి యుండెను. ఈ కారణములచేత ఈ క్రొత్త ఆర్డినెన్సు ఆక్యుపేషనల్ కంట్రోలు చిత్తుఆర్డినెన్సులో స్థిరపరుపబడినట్టియు, ఆమోదింపబడినట్టియు సిద్ధాంతముల ప్రతిబింబమెట్లగునో ఊహింపశక్యముగాకున్నది. రెండును ప్రిటోరియా ఒడంబడికకు అనుగుణమైనవి కాజాలవు. మొదటిది ప్రిటోరియా ఒడంబడికకు అనుగుణమని మీరు అంగీకరించి యుంటిరి. ప్రస్తుత ఆర్డినెన్సు దానికనుగుణము కాదనుట స్పష్టము. మనకెన్నిభేదము లున్నను మీయిబ్బందులను మేము గుర్తెంగి యున్నాము. మీ అభిప్రాయములను తెలిసికొనుటకును మిమ్ములను కలసికొనుటకును మేము సంసిద్ధులముగాను, ఆతురతగల వారముగాను వున్నాము.

అమెరికాదారిచూపాలి

పలసరాజ్యాలను వదలుకోవాలి

నీగ్రోల విజ్ఞప్తి

లండన్, అక్టోబరు 22: ఈ యుద్ధంతోపాటు సామ్రాజ్యతత్వం, అంతం కావాలనీ, పలసరాజ్యాల దోచుకోవటం ఆపుచెయ్యాలని కోరుతున్నది. ఆఫ్రికా ఖండం, పశ్చిమ ఇండియాదీవులు, ఇండియా మున్నగు పలసరాజ్యాల్లో దోపిడి మానేసి రాజకీయ ఆర్థిక ప్రజాస్వామ్యాలు నెలకొనాలి అని ప్రధాన నీగ్రోసంస్థలవారు రిపబ్లికన్, డెమొక్రటిక్ ప్రతినిధుల సమావేశములవారికి ఒక విజ్ఞప్తిని సమర్పించుకున్నారు.

ఆ విజ్ఞప్తి యింకా యిట్లా తెలుపుతోంది:

అన్ని పార్టీలవారు అభ్యర్థులూ చైనాను అమెరికా, ఇంగ్లండు, రష్యాలపాటి రాజ్యంగా పరిగణించాలి. జాత్యహంకారంతో శ్వేతజాతులు ప్రపంచంలో మూడింట రెండు పాళ్లున్న రంగు జాతులను అణచి వుంచి వారి ఆర్థిక సంపత్తును దోచుకుంటూ రాజకీయాధికారాన్ని చలాయిస్తూ వుండటాన్ని ప్రతిఘటించి అంతం జెయ్యాలి. చక్కని విదేశాంగ విధానాన్ని మిత్రరాజ్యాలు నిర్ణయించి అనిర్ద్వంద్వంగా దాన్ని పాలించటానికి పూనుకోవాలి. శాంతిసమావేశంలో నీగ్రోలకు ప్రాతినిధ్యం ఇచ్చి అమెరికా ఇతరులకు దారి చూపాలి. నీగ్రో అనుభవజ్ఞులు సాంకేతిక ప్రకీర్ణుల రాజకీయ వార్తల సహకారాన్ని స్వీకరించాలి.

మాజిస్ట్రేటుల అసంతర్భపు ప్రత్యుత్తరాలు

నాగపూరు హైకోర్టు ఖండన

నాగపూర్, అక్టోబరు, 24: బీబల్ బ్యాంకరైన గోకుల్‌చంద్ గారి హెబియస్ కార్పస్ దరఖాస్తుపై నాగపూర్ హైకోర్టు న్యాయమూర్తులు బోస్, సేన్ గారలు తీర్పునిస్తూ ఆయన్ని విడుదల చెయ్యటానికి వుత్తర్వులు చేశారు. తను ప్రజాశాంతికి, భద్రతకూ ఏ విధంగానూ విరుద్ధంగా ప్రవర్తించలేదని శాసనసభ్యులనూ, డిటెన్షనులో నున్నట్టియూ నేట్ గోపీచంద్‌గోళ్లేగారి ఆప్తుడైనందుకే దురుద్దేశంతో తనను నిర్బంధమునందు పెట్టారనీ దరఖాస్తువారు చెప్పాడు.

దానిపై ఏ వుత్తర్వు ప్రకారం ఆతన్ని నిర్బంధమునందు వుంచారో దానిప్రతిని పంపవలసిందిగా హైకోర్టువారు వుత్తర్వులు జారీచెయ్యగా సదరు వుత్తర్వును నాగపూర్ సెంట్రల్ జెయిలు సూపరింటెండెంటుగారు తెప్పించుకో వచ్చునని బీబల్ డెప్యూటీ కమిషనరు వ్రాశాడు. తీర్పులో న్యాయమూర్తులు ఇట్లా చెప్పారు.

జిల్లామేజస్ట్రేటులు పరుకొన్న ఇట్లాంటి సమాధానాలు పొగరుపోతుతనంగా వుంటున్నయి పైగా ఈ రాష్ట్రంలో ఇట్లాంటి సమాధానా లిస్తూటం పరిపాటి అయిపోయింది. ఘలానా వుత్తర్వు ప్రతిని పంపించవలసిందని వ్రాసినపుడు ప్రభుత్వంవారు వుత్తర్వును పంపటం విధి. లేదా పంపకపోయినందుకు ఫలితాలకి తలఒగ్గాలి. ఒక వ్యక్తిని నిర్బంధంలో పెట్టినందుకు ప్రభుత్వానికి మద్దతు నివ్వటానికై ఆ వుత్తర్వు కోసం ఒక ఆఫీసునుంచి ఇంకో ఆఫీసుకూ ఒకక్రింది వుద్యోగినుంచి మరోవుద్యోగి దగ్గరకూ పరుగెత్తవలసిన పని కోర్టువారికి లేదు. ప్రభుత్వంవారు ఘలానా వుత్తర్వును పంపించవలసిందని వ్రాసినపుడు మేజస్ట్రేటు పంపితీరవలసిందే కాని కోర్టు రిజిస్ట్రీరును ఇంకోచోటికి వ్రాసుకోమనటం ఖండనీయమైన హాస్యం. సిమోని జెయిలు నుండి గోకులచంద్‌గారిని విడిచి మళ్లీ అరెస్టు చేశారని తెలుస్తోంది.

ఢిల్లీకి సింహళ రాయబారి?

కొలంబో, అక్టోబరు 24: సర్ బారన్ జయతిలకాగారి మరణానంతరం ఢిల్లీ సింహళ రాయబారి స్థానానికి సర్ తికిరి బుదాగారిపేరును మరికొన్ని ఇతర పేర్లతోబాటుసిలన్ అబ్జర్వర్ సూచిస్తోంది అధికారపంచనం ఇంకా ఏమీ బయటపడలేదు మంత్రివర్గం తీరిపనుకుంటూ ఆలోచిస్తున్నారు.

ప్రత్తిమిల్లుల పరిశ్రమ

బ్రిటను అమెరికాల పోటీ

ఇండియా మిల్లులకు చిక్కు ఏర్పడునా?

లండన్, అక్టోబరు 24: అమెరికా నుండి యిప్పుడే తిరిగివచ్చిన ప్రత్తిపారిశ్రామికుల రాయబారము విషయమై శ్వేతపత్రము ప్రచురింపబడినప్పటినుండియు బ్రిటిషువస్త్ర పరిశ్రమవిషయమై ప్రజలు తీవ్రంగా ఆలోచించుచున్నారు. ఇప్పటికే కాలవిలంబన మైనప్పటికీ, ప్రత్తిపరిశ్రమను సంపూర్ణముగా పునర్నిర్మించుటకు అత్యంత ప్రధానసమస్యను బ్రిటిషు పారిశ్రామికులు లెదుర్కొనవలసి యున్నది. లేకా ప్రపంచములో తమకుగల మార్కెట్లను వారు పోగొట్టుకొనవలసి యుండును. అమెరికాలో బట్టలను ఉత్పత్తిచేయు పద్ధతులు బ్రిటిషువద్ధతులకంటె చాల ప్రశస్తముగా నున్నవనియు, బ్రిటనులో కంటె అమెరికాలో కార్మికులు ఎక్కువ సరకు ఉత్పత్తి చేయగలరనియు నివేదికవల్ల తెలియుచున్నది. ఈ ప్రశ్నను చర్చించుచు, బ్రిటను బట్టలను ఎగుమతి చేయు ముఖ్యదేశముగా నుండునవకాశ మేమాత్రమైనను వుండవలసిన యెడల అమెరికను పద్ధతులపై వస్త్రపరిశ్రమను పునర్నిర్మించుకొనుట అత్యవసరమని ప్రత్తిపరిశ్రమలో ప్రావీణ్యతగల ఒకడు చెప్పెను.

ఇదివరకు పరిశ్రమ క్రొత్తయంత్రములు, రక్షకవస్త్రవారితో యెక్కువ ఉత్పత్తి చేయు ఉపాయములు కల జపానువారితో పోటీ విశేషముగా నుండుటచేత బ్రిటిషు మిల్లులు భారతదేశ అవసరములకు తగిన రకపు సరుకులను తయారుచేయజాలకపోయినవి. జపానువారు ఓడిపోదురనియు, ఇందువల్ల గత 20 సంవత్సరములకు పైగా జపానువారి వశమున నున్న భారత మార్కెట్లు మరల తమవశ మగునాయు బహుశః బ్రిటిషు పారిశ్రామికులు తలచుచుండవచ్చును. భారత ప్రత్తి పరిశ్రమాభివృద్ధియందు శ్రద్ధకలవారు "బ్రిటిషు, అమెరికను పోటీ నెదుర్కొనుటకు భారతదేశపు ప్రత్తిపరిశ్రమ పీఠపద్ధతులపై పునర్నిర్మింపబడుచున్నదా"? అని ప్రశ్నించుచున్నారు. బ్రిటిషు, అమెరికను ప్రత్తిపారిశ్రామికులు ఏకమై భారతదేశ పారిశ్రామికులను అడపివేయు అవకాశము లేకపోతే దని వారనుచున్నారు. (పి. ప్ర. వి)

నెహ్రూగారు జబ్బుగా ఉన్నారా?

వైస్రాయికి అమెరికాలోని ఇండియాలీగుతంతివార్త

న్యూయార్కు, అక్టోబరు 24: అమెరికాలోని ఇండియాలీగువారు వైస్రాయిగారికి యీ క్రిందివిధంగా ఒక కేబిలువార్త పంపారు: "నెహ్రూగారికి జబ్బుగా ఉన్నట్లు తెలుస్తున్నది. అందువల్ల ఇక్కడి భారతీయులందరూ చింతాక్రాంతులైయున్నారు. కాబట్టి దయవుంచి వారి ఆరోగ్య స్థితిగతులను కేబిలుద్వారా వెంటనే తెలుపండి."

పెట్సామోనికిల్ గనులు

కెనడాహక్కులు- రష్యాలంగీకారం

లండను, అక్టోబరు 24: సోవియటు రష్యా సైన్యములు ఫిన్లెండుకు విముక్తిచేకూర్చినప్పుడు పెట్సామోయందలి నికిల్ గనులపై అధికారమెవ్వరికుండునో యను విషయమును తెలిసికొన ఆర్థికవర్గముల వారు ఆతురత చూపుచుండిరి. పెట్సామోగనులపై విశేషమగు కంట్రోలు కలిగియుండిన కెనడాప్రభుత్వమునకు సంతృప్తి కలుగునట్లు రష్యావారు ప్రవర్తించిరి. ఈ గనులను తమ అధీనమునందే యుంచుకొనసోవియటు యూనియను ఉద్దేశించినవారు కనడాకు 50 లక్షలపౌండ్లు చెల్లించిరి ఇరుపక్షములవారికిని సంతృప్తికలిగెను.

తదాది, వాణిజ్య ఒడంబడికకు ఉపక్రమణిక రష్యావర్తకవర్తులను జాగలు చేసిన ఋణములను సోవియటు ప్రభుత్వము చెల్లింపవలెనని బ్రిటిషు విదేశాంగ కార్యాలయములవారు పట్టుపట్టుచున్నట్లు లండను నగరమునందలి స్పెక్యులేషను వ్యాపారులు వదంతులను వ్యాపింపజేసిరి. కనడాకు రష్యావారు 50 లక్షల పౌండ్లు చెల్లించుటచేత యిట్టి ఊహాగానమునకు ప్రోత్సాహము కలిగెననుట నిస్సంశయము కనడా రష్యాలమధ్య జరిగిన వ్యవహారములపై నాధారపడి లండనునగరమునందలి స్పెక్యులేషను వ్యాపారులు రష్యావారు పూర్వము జారీచేసియుండిన హామీ పత్రములు యుద్ధపూర్వ విలువకు యిబ్బడిగర పెట్టికొనుచున్నారని యిప్పుడు తెలియుచున్నది. (పి. ప్ర. వి.)

స్వపరిపాలన ఎందుకు ఇవ్వరాదు

సాంఘికసమస్యలు సాకుగ చెప్పబడుచున్నవి

బ్రిటిష్ కామనువెల్తు పార్టీ ప్రకటన

లండను, అక్టోబరు 24: ఇంగండులో సర్ రిచర్డు ఆక్స్లండుగారిచే నెలకొల్పబడిన కామనవెల్తు పార్టీవారు నేడు యీ క్రిందిరీతిగా ఒక ప్రకటన చేశారు.

అధినివేశ ప్రతిపత్తి కిన్ని, సంపూర్ణ స్వాతంత్ర్యమునకున్ను వ్యవహారంలో వ్యత్యాసంలేని యెడల, మాట పట్టింపుతో పనిలేకుండా భారతీయులకు పరిపాలనా స్వాతంత్ర్యమును ఇచ్చివేయాలి భారతదేశంలోని వివిధ మత సంఘములకు సంబంధించిన సాంఘిక సమస్యలన్నీ పరిష్కారం అయితేనే తప్ప స్వాతంత్ర్యం ప్రసాదించుటకు వీలుపడదనడం నిజంగా పరిపాలనా స్వాతంత్ర్యమును భారతీయులకు యివ్వము అని చెప్పినట్లే యగుచున్నది.

ప్రస్తుతం ప్రపంచమంగా జెయిళ్లలో ఉన్న రాజకీయ ఖైదీలనందరినీ విడిచిపెట్టాలి. అన్ని రాష్ట్రాలలోను శాసనసభల ఎన్నికలు జరపాలి. కొత్త అసెంబ్లీ సభ్యులగర్గములు ఏర్పడాలి.

భారతదేశ కేంద్రప్రభుత్వానికి ఒక కేంద్ర మంత్రి వర్గం ఏర్పడాలి. దేశంలోని 11 రాష్ట్రాలలో ప్రధానమంత్రులుగా ఎన్నుకోబడిన 11 ప్రధాన మంత్రులతో కూడిన కేంద్ర మంత్రివర్గం ఏర్పడాలి, లేదా, దేశంలోని వివిధపక్ష నాయకులతో కూడిన కేంద్రమంత్రివర్గం ఏర్పడాలి. సర్ తేజ బహదూరు సప్రూ, రాజగోపాలాచారి, జిన్నా, నెహ్రూ, వైశ్రాయలు అట్టి మంత్రివర్గంలో ఉండాలి.

స్వతంత్ర భారత ప్రభుత్వంతో ఆంగ్ల ప్రభుత్వం ఒక ఒడంబడిక వ్రాసికోవలెను. భారత దేశంలోని సైన్యము విషయంలో తగిన అధికారం బ్రిటిష్‌వారుంచుకొనుటకై ఆ ఒడంబడికలో కావలసిన కట్టుదిట్టమైన షరతులను వ్రాసికోవచ్చును.

ఈ కామనువెల్తు పార్టీతరపున పార్లమెంటు ఎన్నికలకు డాక్టరు ప్రేమేగారు భారతీయ అభ్యర్థిగా నిర్ణయింపబడికాని ఆయనను అభ్యర్థిగా ఉంచుట నిరమించుకొన్నారు.

హెర్టోజెన్‌బాష్ పరిసరాలలో మిత్రసేనలు

అంట్వర్పు ఎగువను పురోగమనం

లండను, అక్టోబరు 24: బ్రిటిషు రేడియో సైన్యం హెర్టోజెన్ బాష్ అనే ముఖ్యమైన రహదారీకూడలి నగరం పరిసరములలోనికి చొచ్చుకొనిపోయింది. ఈ ప్రాంతం నీటిమయమై యుండినప్పటికీ, బ్రిటిషువారు దక్షిణంగా మిత్రసేనలు ముందుకు పోవుచునేయున్నవని జనరలు ఐసెను హోవరు ప్రకటిస్తున్నాడు.

హెర్టోజెన్ బాష్‌నగరానికి దక్షిణంగా ఉన్న సెయింటు మిహెల్సుగేటెలు అనే ఊరికి మిత్రసేన లిప్పుడు చేరినవి. గ్రోడీక్రోడీ అనే గ్రామానికి ఒకమైలు సమీపంలో ఇప్పుడు మిత్రసేనలున్నాయి.

అంట్వర్పుకు ఉత్తరంగా రూసెండాలకు పడమరగా మిత్రసేనలు కొంతవరకు పోగల్గినవి.

మిత్రసేన హాలండు సరిహద్దులను దాటి జర్మనీలో ప్రవేశించినది

బ్రిటిష్‌పటాలములు కెనడాపటాలములు అంట్వర్పుకు ఉత్తరంగా హాలండు సరిహద్దులనుదాటి జర్మనీలోనికి ప్రవేశించెనని రూటరు ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు.

బెర్జెను ఓప్‌జూమ్ అనే కోస్తాపట్టణమునకు ఫిరంగిబారు సమీపంలోనికి బ్రిటిష్ సేనలు కెనడాసేనలు వచ్చి 8 మైళ్ల యుద్ధరంగంలో విస్తరించియున్నవి. వోన్సుడ్రెట్‌కు పడమరగా బెనిలాండుకు, వాల్చెరన్ దీనికి పోయే రైలుమార్గమును అడ్డముగా మిత్రసేనలు దాటినవి.

హెర్టోజెన్ బాష్ వెందలుకొని, బెల్టువరకు విస్తరించిన 12 మైళ్ల పొడుగునను జర్మనుసేనలు విచ్ఛిన్నమై వెనుకకు మరలిపోతున్నాయి. హెర్టోజెన్ బాష్ మీదుగా పోయే కాల్వవెంట మిత్రసేనలు చేరియున్నవి. కాని ఆకాల్వను మిత్రసేనలు ఇంకా దాటలేదు.

హాలండు పశ్చిమప్రాంతంలో బాగ్ వద్ద పెద్దపోరాటం

హాలండు పశ్చిమ ప్రాంతంలో మిత్రసేనలు పురోగమించుచుండుటవల్ల ఆ ప్రాంతమంతయును పెద్ద యుద్ధరంగమైనది. ఇచట రమారమి 1 లక్ష జర్మను సైన్యం స్తంభించియున్నది.

హెర్టోజెన్ బాష్ పతనం సమీపిస్తోంది

హెర్టోజెన్ బాష్ మీదకు తూర్పునుంచి మిత్రసేన దండెత్తివస్తోంది. మరికొన్ని బ్రిటిషు సేనలు దక్షిణంనుంచికూడా హెర్టోజెన్ బాష్ మీద్దకు పోతున్నవి. హెర్టోజెన్ బాష్‌కు 3 మైళ్ల దూరములో ఉన్నారు. ఆ నగరం త్వరలోనే మిత్రసేనల వశమగుటకు సిద్ధంగా ఉంది.

షెల్టుమూలలో బ్రెస్కెన్సుకు దక్షిణంగా మిత్రసేనలు కొంతవరకు ముందుకు పోగల్గినవి. షెల్టు వద్ద రైలుకంతెనను మిత్రసేనలు దాటెను.

గ్రీసు సగభాగం ఆక్రమణ

లండన్, అక్టోబరు 24: గ్రీసునందలి బ్రిటిషుసేనలు, గ్రీసు సైన్యము మధ్యదరాధరాయవ్యములో గల లామియా పట్టణం శత్రు ఆక్రమణనుండి విముక్తి పరచిన వని మిత్ర యుద్ధ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. బ్రిటిషుసేనలు యిపుడు దాదాపు గ్రీసు సగభాగం తిరిగి ఆక్రమించియున్నవి. పహారాదళాలు యిపుడు లారిస్సా వైపు ప్రధానరస్తామీదుగా వెళ్తున్నవి.

బ్రిటిషుసేనలు లామియా పట్టణాన్ని ఆక్రమించినమీదట పహారాసైనికులు అక్కడికి ఉత్తరంగా కొంతదూరంతోసుకొని పోగల్గియున్నారు.

గ్రీసుమంత్రివర్గసభ

ఏథెన్సులో నిన్నటిరోజున గ్రీసుమంత్రివర్గసమావేశానికి ప్రధాని అధ్యక్షత వహించాడు.

జపానుదీవిపై విమానదాడి

అమెరికా విమానాల చర్య

వాషింగ్టన్, అక్టోబరు 25: 10 వ వైమానికదళమునకు చెందిన బి. 29 గాలికోట విమానాలు మైయుషా అను దీవిలోని లక్ష్యాలను బాంబుచేసినవి. ఈ దీవి జపానుదీవుల సమూహంలో ఒకటి.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్"సీసాలో 7 మోతాదులుండును.

చెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా, పి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR. ZENANA DAWA KHANA
C. D. T. Post Box 34. DELHI.

చిన్నమొత్తములను మిగులపెట్టు క్రమపద్ధతి

ప్రతివారికి విజ్ఞప్తి

మీ ధనమును దాచిపెట్టవద్దు
ఖర్చుచేయవద్దు
అయితే
కున్ను
మీరా బిడ్డలకున్ను
భవిష్యత్తుకున్ను
మిగుల్చుకొనుడు.

మీ ధనమును వృద్ధిపరచును

ప్రతి		మీకు వచ్చునది
రు	10 కు	రు. 15
,,	50 ,,	75
,,	100 ,,	150
,,	500 ,,	750
,,	1,000 ,,	1,500
,,	5,000 ,,	7,500

దీనికి
రాబడిన్ను లేదు.

ఇదుగే కొనుడు
నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు.

దొరకు చోట్లు:
అధికారంపొందిన ఏజంట్లవద్ద, తపాలాఆఫీసులు, సేవింగ్సుబ్యూరోలు. దీనికి సంవత్సరానకు 100 కి 4-1/6 వంతున వడ్డీ లభించును
ఒకరు—ఒకవ్యక్తికి యీ సర్టిఫికెట్లు కొనగలిగిన గరిష్టప్రమాణము రు. 5,000.

ప్రకటన

కలిదిండి లక్ష్మీపతిరాజుగారి జవాబు ప్రచురణ

నాకు వారసత్వేనా దఖలు పడిన శృంగవృక్షం గ్రామము తాలూకా సుమారు 45-0 వల్లపై అయిదు యకరముల పల్లపు భూమిన్ని యు 0-12 సెంట్లు పాకిస్థలమున్ను నేను (1) వేగిశెట్ట చినసోమరాజు (2) వేగిశెట్ట అప్పలరాజు (3) గొట్టిముక్కల వంకట్రామరాజు గార్లకు రు 7000/-లకు క్రయమునకు పరిష్కారము చేసినట్లు ఛేమవరం అడ్వకేటు శ్రీ మాదర్లపల్లి కృష్ణస్థాపుగారు ది 16-10-1944 గలి రంగేదీ ఆంధ్రపత్రికలో ప్రకటించి యున్నారు. సదరు ప్రకటనలోని సంగతులు నిజంకావు. సదరహీలకు నేను ఎన్నడు క్రయముకు పరిష్కారము చేసియుండలేదు. సదరాస్తులు నేను అమ్ముకొనకుండా చిక్కులు పెట్టవలెననే దురుద్దేశ్యముతో సదరు ప్రకటన చేయబడినది. అట్టి అబద్ధపు ప్రకటనవలన నా హక్కులకు ఎట్టి భంగము కలుగనేరదు. వారసత్వేనా దఖలుపడిన సదరాస్తులు నా యిష్టమువచ్చిన వారికి నేను అమ్ముకొనుటకు నాకు హక్కు కలదని యిందుమూలముగా తెలియ పరచుచుమైనది.

పెదపుల్లేరు, 21-10-1944. } కలిదిండి లక్ష్మీపతిరాజు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

కండిషన్డు సిప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రాయిక్ పాములకు 1944 నవంబరు మొదలు 1945 జనవరి వరకు మూడునెలలు కండిషన్డు సప్లయి చేయుటకు మద్రాసు సిటీలోని వర్తకుల నుండి మాత్రమే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. సప్లయి చేయబడు కండిషన్డు క్రీమైనదై యీసంవత్సరపు పంటదై వుండవలెను. మంచి రుచి, వాసన కలిగివుండి దానిలో పొట్టుగాని, కర్రీగాని వుండగూడదు. పప్పు వుడికేకాలము 30 నిమిషములకంటె హెచ్చుగా వుండగూడదు.

3. కావలసిన సరుకు మొత్తము 875 టన్నులు. పైన తెలిపిన మూడు మాసములలో సదరు మొత్తము మాసమునకు 125 టన్నులవంతున సమానముగా సప్లయి చేయవలెను.

4. రాయపురం, రైల్వే స్టేషను డిపోకు ఉచితంగా డెలివరీ యిచ్చునట్లు ఒక్కొక నికరం యింపీరియల్ మణుగుకు అనగా 37½ కిలోలకు, గోనెల ఖరీదు చేర్చి, మూడు నెలలకున్ను, ఒకే రేటు తెలియ పరచవలెను.

5. సప్లయి చేయబడు కండిషన్డు మచ్చు 6 పౌండులకు తక్కువకాకుండ, టెండరు ముగింపు తేదీకి ముందుగా దిగువ పంతకము చేసినవారికి చేరునట్లు పంపుకొనవలెను. 1944 నవంబరు 1 వ తేదీ బుధవారము నకు 3 గంటలకు టెండర్లు ముగింపబడును.

6. మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పే మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/-లు చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను ఆధరావతు సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

7. 1944 నవంబరు 2 వ తేదీన టెండర్లు తెరవబడును. గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకుగాను లోగడ చెల్లించిన ధరావతు సొమ్ముతోపాటు, రు 1000/-లు నగదు సెక్యూరిటీ యివ్వవలెను. ఈ సొమ్ముపై వడ్డీ లేదు.

8. తక్కువ టెండరును గాని మరియే టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ పంతకము చేసినవారికి లేదు. అవసరమైనచో కంట్రాక్టులో కొంత భాగమే యిచ్చుటకు వారికి అధికారము కలదు.

Park Town, Madras. 23—10—44. | FOOD CONTROLLER. M. & S. M. Railway.

ఆంధ్ర సర్వస్వము

మాగంటి బాపినీడుగారిచే సంపాదితము

యం. ఎస్. సి., ఎం. ఎ., ఎల్. టి. (కన్నెర్) యం. ఎల్. సి. డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆంధ్ర విశ్వకళా పరిషదధ్యక్షులు

"ఇట్టి బృహద్గ్రంథ మీవరకు రచింపబడలేదు. ఇ ముందు త్రోత్తగ రచింప నవసరములేదు. మంచిదైలిని వ్రాయబడినది."

విశాలాంధ్ర పబ్లిషర్సు, 5, మోబరీసు రోడ్డు, రాయపేట, :: మద్రాసు.

ఘనసారతైలము

ఎడుపు, దగ్గు, తెలుపుగల దగ్గు, మహాప్రమేహం, స్త్రీలకుసంబంధించిన వ్యాధులకు పరమౌషధము. అనుభవమునకు తందినిలభ్యమవుతోన్నది. రు 2-8. పోస్టేజి రు 0-10-0.

పి. శి. ఏ. అండు కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

గంటల పంచాంగం

తారణ సం॥ కార్తిక శు॥ నవమి 1944 సం॥ అక్టోబరు 26 గురువారం

సూ॥ న వ 9-55 ధని రా 2-10 వర్జ్యం ఉ 7-15 మొ 8-46 తు.

శు॥ దశమి అక్టోబరు 27 శుక్రవారం

సూ॥ న ఉ 7-52 ఏకా గ 5 39 శ్రవ. రా 12-36 వర్జ్యం ఉ 7-15 మొ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ కార్తిక శు॥ నవమి గురువారము

గ్రామోద్యోగులసభలపై ప్రభుత్వ నిషేధం

ప్రభుత్వమునే ఇంటికి గ్రామోద్యోగులు బునాది. గ్రామోద్యోగులయొక్క నిపుణమైన ఉద్యోగ నిర్వహణంమీదనే పరిపాలనాపౌష్టవం యావత్తూ ఆధారపడివుంటుంది. ఈ విషయం ప్రభుత్వంవారు సైతం గమనించక పోలేదు. చెన్నరాష్ట్రంలోని గ్రామోద్యోగులు కొన్ని సంవత్సరాలనుంచి జిల్లా, తాలూకా సంఘాలను, రాష్ట్ర సంఘాన్ని ఏర్పాటుచేసుకొని వీటి ద్వారా తమ కష్ట నిష్ఠూరాలను ప్రభుత్వంవారికి చెప్పుకుంటూ, మొత్తంమీద తమస్థితిని అభివృద్ధి పరచుకొనేటందుకు పాటుబడుతున్నారు. ఈ సంఘాలు ప్రభుత్వంవారి చేరికగ్గయి జు చేయబడినవి. స్వీయాభివృద్ధికి సంబంధించిన సమస్యలతో తప్ప రాజకీయాలతోగాని, తదన్య విషయాలతోగానీ, ఈ సంస్థలకే విధమైన సంబంధమూలేదు. వీరి ఆందోళన యావత్తూ సక్రమ మార్గాలనే పట్టుతుంది. జీతబత్తెముల అభివృద్ధి, జమాబందీ యిబ్బందులు, సర్వేతనిఖీ చిక్కులు మొదలైనవి ప్రస్తుతం గ్రామోద్యోగులు తమ సంఘాల ద్వారా చర్చించి, ప్రభుత్వంవారికి విన్నవించుకోదలచిన కొన్ని సమస్యలు.

కాని, మద్రాసులో జరగవలసిన గ్రామోద్యోగుల ఫెడరల్ బోర్డు సభను నిషేధిస్తూ గత సెప్టెంబరు 20-వ తేది ప్రభుత్వంవారు ఉత్తరువు చేసినట్టున్నూ, జిల్లా కలెక్టరు లందరకూ ఈ వుత్తరువును అంపినట్టున్నూ తెలుస్తున్నది. అంతేగాక, ఈనెల 29,30 తేదీలలో జరగవలసి వున్న అనంతపురం జిల్లా సభను కూడా సదరు జిల్లా కలెక్టరుగారు నిషేధించినట్టు రాయలసీమ గ్రామోద్యోగసంఘ కార్యదర్శిగారి ప్రకటనను లోగడ మా పత్రికలో ప్రకటించి వున్నాము. ఈ నిషేధం ఒక్క ఫెడరల్ బోర్డు సమావేశానికే గాక, రాష్ట్రంలో వుండే అన్ని జిల్లా, తాలూకా సభలకు కూడా వర్తిస్తుందని అధికారవర్గాలలో నిన్నటిదినం మేము దర్యాప్తు చేయగా తెలిసింది.

ఉన్నట్టుండి, నిరపాయకరమైన ఈ సంఘసభలను ప్రభుత్వం ఎందుకు నిషేధించవలసివచ్చిందో కారణం వూహించలేకున్నాము. రాకపోకలసౌకర్యాలు సరిగా లేకపోవటంచేత సభలు అవసరమైనప్పుడు సక్రమముగా జరగవలసిన పని లేదు. జరగకపోవటం లేదు.

ప్రయాణపు యిబ్బందులు లేర్పడినప్పిమ్మటనే ఈ రాష్ట్రంలో అనేక సభలూ, సమావేశాలూ జరిగినవి. ఇటీవల నిడుబ్రోలులో ఆంధ్రరాష్ట్రధాన్యం వుత్పత్తిదారుల మహాసభ జరిగింది. రెండుమూడు రోజులలో మద్రాసులోనే చెన్నరాష్ట్రసహకార సంఘ మహాసభ కూడా సమావేశం కాబోతున్నది. వీటన్నిటికి అడ్డురాని రాకపోకల అసౌకర్యాలు గ్రామోద్యోగుల మహాసభకు మాత్రం ఎందుకు అటంకమైనవో దురూహ్యం. ఒకవేళ రాష్ట్రసమావేశానికి రాష్ట్రంలోని దూరప్రదేశాల నుంచి ఎక్కువమంది ప్రతినిధులు ప్రయాణం చేయవలసి వస్తుందని భావించి నప్పటికీ, జిల్లాసభలను నిషేధించవలసిన అవసరం ఎంతమాత్రం కనిపించదు. జిల్లా, తాలూకా సభలు జరుపుకోటంచేత రాకపోకలకు ప్రబలమైన అంతరాయం కలుగుతుందనటం సబబుగా తోచదు. ఇట్టి వుత్తరువు వలన ప్రభుత్వంవారి సదుద్దేశాలను గురించి గ్రామోద్యోగులకు నిస్సంశయమైన అనుమానాలు జనించడం సహజం. అనవసరంగా అట్టి అనుమానాలకు తావివ్వటం వివేకం అనిపించుకోదు. తక్కువ జీతాలమీద జీవించవలసిన గ్రామోద్యోగులు ప్రస్తుత కాలపరిస్థితులను బట్టి వేతనాభివృద్ధి నాశించవచ్చు. తక్కిన ప్రభుత్వోద్యోగుల జీతబత్తెముల విషయంలో ప్రభుత్వంవారు సాదరంగా ప్రవర్తించి వున్నారు కాబట్టి గ్రామోద్యోగులు కూడా ఇలాంటి కోర్కెలు కోరడంలో అసహజ మేమీలేదు. వీరి కోర్కెలను ప్రభుత్వంవారు వీలైనంతవరకు సానుభూతితో తిలకించవచ్చు. కాని, ఎందుకైనా ఈ సభలను నిషేధించడం మాత్రం సమంజసంగాదు. అందుకు ప్రభుత్వంవారు సూచించిన కారణం అంతకంటే సహేతుకంగా కనిపించదు.

ఫిలిప్పైన్సులో మిత్రవిజయాలు

సామార్ దీవిలో స్థావరం

మెల్బోర్న్, అక్టోబరు 24: అమెరికన్ బలాలు సాన్ జానిబోజలసంధి దాటి సామార్ దీవిలో ఒక స్థావరం ఏర్పరచుకొన్నాయని లెటీదీవి ముఖ్యపట్టణమైనండి మెల్బోర్న్ హెరాల్డుకు వార్తలెలిసింది. సామార్ దీవి లెటీదీవికి యీశాన్యంలో కొద్దిదూరంలో ఉంది. ఈ రెండుదీవులను ఒక కాలువ విడదీస్తున్నది.

లెటీదీవియందు అమెరికన్ సేనలు టోక్లో బాన్ దాటి మూడుమైళ్లు పురోగమించెను. డాలాగ్ నాయన్వ్యానఉన్నట్టి జపాను వైశర్గిక రక్షణ స్థావరాలు పక్కనాటున వదలివేయబడెను. చీటిసమయములో శత్రువు సాగిస్తున్న విమానదాడులు యింకా జరుగుచునే యున్నవి. కాని అవి నిరర్థకమగుచున్నవి.

రెండు అమెరికన్ జలాంతర్గాముల నష్టం

పెర్లింగ్, గోలెట్ అను రెండు అమెరికన్ జలాంతర్గాములు పెసిఫికు ప్రాంతంలో నష్టమైనవని నౌకా శాఖ ప్రకటన దెలుపుచున్నది. ఒకానొక దానిలో 65 నావికులు ఉండిరి.

పొలాడీవుల సమూహంపై బాంబులు

పొలాడీవుల సమూహంలో అంగార్, పెలెల్యూదీవులలో శత్రు సిర్యాలన కార్యశాలలు సాగుచున్నది. వేగు విమానాలు బోర్నియో ఉత్తరాన ఒక జెయ్యిటన్నుల శత్రుసామగ్రి నావను నాశనమొనర్చెను. మళ్లీన్ని విమానాలు బాలిపాపన్ మీద దండెత్తి ఒక పెద్దమంట లేపినవి. ఈ మంట 45 మైళ్ల దూరము వరకు కన్పించెను.

కుర్లైల్ దీవుల సమూహములో పగుమిగో, ఒకేకోటాన్ దీవులపై అమెరికా బాంబర్లు యీ దినము పటాపంచలు దాడి గావించెనని జపాను రేడియో వార్త న్యూయార్కులో వినిపించెను.

రాయిటరు.

భారతసమస్యల పరిష్కారానికి

జాతీయప్రభుత్వస్థాపన అవసరం

శ్రీయుతులు మెహతా ప్రసంగం

బొంబాయి, అక్టోబరు 24: వర్సోవెల ఆరంభంలో అమెరికాలో జరగనున్న అంతర్జాతీయ వ్యాపార మహాసభకు భారతదేశం తరఫున పంపుతున్న ప్రతినిధివర్గానికి నాయకుడైన సర్ చునీలాల్ బాయి మెహతాగారు నేటిదినం ఇక్కడ భారతీయ వర్తకుల ఛేంబరు సమావేశంలో మాట్లాడుతూ ఈ రీతిగా చెప్పారు:

"ఇలాంటి మహాసభలో యీ అంతర్జాతీయ వ్యాపార మహాసభే బహుశా మొట్టమొదటి దనుకొంటాను. అదీకాక, మీరన్నట్టు, ఇది ప్రపంచసమస్యా పరిష్కారానికిన్ని, నూతన ప్రపంచ వ్యవస్థాపరిణామానికిన్ని తొట్టతొలి మెట్టుకూడా. భవిష్యత్తులో ఇప్పటిలాంటి మహావిపత్కర యుద్ధాలేవీ లేకుండా నివారించేబాధ్యత చాలామట్టుకు వ్యాపారస్థుల మీదనే వుందని నేను భావిస్తున్నాను."

భారతీయ వాణిజ్య, పరిశ్రమల తాలూకు రాజకీయ ప్రగతిప్రమేయాన్ని గురించి ప్రస్తావిస్తూ చునీలాలుగారు ఇలా చెప్పారు: "నేనూ, నా సహచరులున్ను ఆ వ్యాపారమహాసభవారియెడల మన వుద్దేశ్యాలనూ, మన అభిప్రాయాలనూ సాకల్యంగా విప్పి చెప్పవలసి వున్నది. ఇంతేకాక మనం కొంతకాలం కొంతయినా, రాజకీయరంగంలో ప్రవేశించి తీరవలసి వున్నది. దీనితాలూకు వాణిజ్య, పరిశ్రమలను అది అడ్డులేకుండా వృద్ధిచేసుకోవడానికి దీనికున్న అవకాశాలన్నిటినీ దానికి బొత్తిగా లేకుండా చేస్తున్న ఎడతెగని పరాయిప్రభుత్వంక్రింద భారతదేశం పడిన అవస్థలు ఇన్నీ అన్నీ కావు.

ఇప్పుడిల్లా భారతదేశపు అన్ని సమస్యలు పరిష్కరించుకొనుటకు సాధనము ఏమిటంటే జాతీయప్రభుత్వం ఒక్కటే. అటువంటి జాతీయప్రభుత్వం అతిత్వరలోనే తప్పకుండా ఏర్పడితీరగల దని మేము ఆశిస్తున్నాము.

ఫిలిప్పైన్సు వద్ద పెద్ద నౌకాయుద్ధం

సాంఫ్రాన్సిస్కో, అక్టోబరు 25: ఫిలిప్పయిన్సుదీవులలో లేటికి ఉత్తరముగా సామారదీవికి తూర్పున పెద్ద నౌకాయుద్ధం, విమానయుద్ధం జరుగుచున్నదని టోకియో రేడియో ప్రకటించెను.

న్యూయార్కు, అక్టోబరు 24: ఈమహాసభలో పాల్గొన్నున్న 87 దేశాల్లో ఇండియా, సైరాకూడా చేరివున్నాయి ఈ మహాసభ నవంబరు 10 వ తేదీనంచి 20 వ తేదీవరకు జరుగుతుంది. ఇప్పుడు శత్రువుల ఆధీనంలోకి వెళ్లియున్నట్టి నిన్ని, విమోచనస్థితిలో వున్నట్టిన్ని, తటస్థంగా వున్నట్టిన్ని అన్ని యూరపుదేశాల తాలూకు వ్యాపార ప్రతినిధులకూ గూడా ఆహ్వానాలు వెళ్లాయి.

ఏరికో జాన్స్టనుగారు ఇట్లన్నారు: "శాశ్వతశాంతి కావలెనంటే అన్ని దేశాలలోనూ ఒక న్యాయమైన పరిమాణంలో సౌభాగ్యసంపత్తులు ఉండితీరాలి."

జిన్నాగారి పాకిస్థాన్

బ్రిటనులోని ముస్లిముల ప్రాతికూల్యం

లండను, అక్టోబరు 24: గ్రేటు బ్రిటను దేశములోని భారతజాతీయ కాంగ్రెసు వారుల వార్షికమహాసభలో పాకిస్థాన్ ప్రతికూల తీర్మానాన్ని ప్రతిపాదించిన సయ్యదు అమీరుఅలీగారు (అఖిల బ్రిటను జమయత్ ఉల్ ముసల్మాన్ సంఘాధ్యక్షుడు) నేటిదినం ఒక ఇంటర్వ్యూ సందర్భంలో ఇలా ప్రకటించారు:

"ఇదిగో నేను కొద్దిరోజుల్లోనే బయలుదేరిపోయి బ్రిటనులోనుంతా సంచారం చేసిరావలెనని నిశ్చయించుకొన్నాను. ఆ సంచారంలో ఈ దేశమందున్న అయిదు వేలమంది ముస్లిములనూ కలుసుకొని పాకిస్థాన్ ప్రశ్నను పరిశీలించి వారితో చర్చింపవలెనని సంకల్పం. ఈ పాకిస్థాన్ ప్రశ్న పట్ల తమ అనుచల ప్రతిఘటనను నెల్లడిస్తూ గ్రేటుబ్రిటనులోని ముస్లిముల వద్దనుంచీ ఇండియాలోని ముస్లిముల వద్దనుంచీ నాకీసరికే ఎన్నో ఉత్తరాలు వచ్చిచేరాయి. గ్రేటు బ్రిటనులోని ముస్లిములలో నూటికి తొంభైతొమ్మిది పాళ్లమంది పాకిస్థానుకు వ్రతికూలంగా వున్నారు. దేశమంతటగా భారతజాతీయ కాంగ్రెసుతో చేరిపోవలెననే మా ప్రతిపాదనను గట్టిగా బలపరుస్తూ వున్నారుకూడా. పాకిస్థాన్ పథకమన అంతా కూడా ఎంతో అసందర్భమైన అవ్యక్త విషయమో మేము దీన్నాగారికి గట్టిగా తెలియపరుస్తాము."

ఆంధ్రరాష్ట్ర మోటారు ట్రాన్సుపోర్టరు మహాసభ

కనగాలగారి అధ్యక్షోపన్యాసం

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, అక్టోబరు 24: ప్రథమ ఆంధ్రరాష్ట్ర మోటారు ట్రాన్సుపోర్టర్ల సమావేశము నేటి సాయంకాలము రామమోహన పబ్లిక్ హాలులందు ఆచార్య గోగినేని రంగనాయకులుగారి అధ్యక్షతక్రింద సమావేశమయ్యెను. ఆంధ్ర ట్రాన్సుపోర్టు మాజీ మంత్రులయిన పట్టాభి సీతారామయ్యగారు, కాళ్ల సుబ్బారావుగారు మద్రాసులోని సీలు రుపయి కమిషనరుగారిని సందర్శించి ధాన్యాల వ్యాపారంలో కాటాకూలిక్రింద ఇచ్చిన సొమ్ములు కమిషనుగ పరిగణించుకూడదనియు, ఇట్టివారలను కమిషను ఏజంటులుగ పరిగణించకూడదనియు, అట్టివారికి లైసెన్సు పొంద నవసరంలేదనియు, కాళ్ల వెంకటస్వామిగారిపై పెట్టిన కేసు చెల్లదనియు వాదించిరి.

సీలు రుపయి కమిషనరు ఈ వాదమును అంగీకరించి వెంకటస్వామిగారిపై పెట్టిన కేసును ఉపసంహరించుటకు ఉత్తరువులు గావించిరి.

కార్పొరేషను రిటెన్యూ ఉద్యోగి

మదరాసు కార్పొరేషను రిటెన్యూ ఆఫీసరుగ నియమించుటకు ప్రభుత్వంవారు యీ దిగువ నల్గురు డిస్ట్రిక్టు లెక్టరుల పేర్లను సూచించిరి. ఎన్. రాజారావునాయుడు (చిత్తూరు) ఎస్. రాజగోపాలయ్యగారు ఎస్. తిరుమలపిళ్లై, టి. ఎస్. అవుదప్ప పిళ్లై ప్రకటన ఫలితంగా 20 దరఖాస్తులు వచ్చినవి.

చేనేత వస్త్రాలు

లాభాలకంట్రోలు వాయిదా

రాష్ట్రీయ టెక్స్టయిలు కమిషనరుయిచ్చు ప్రకటించుచున్నారు:—

బొంబాయి కమిషనరు, రాష్ట్రీయ ప్రభుత్వము-కేంద్రప్రభుత్వము సాకల్యంగా విచారించి నిర్ణయించునరకు, చేనేతవస్త్రాలపై లాభాలకంట్రోలు స్కీము అమలు జరుపబడదు.

ఉపాధ్యాయిను లుండాలి

స్త్రీలను విద్యార్థినులగ చేర్చుకొనుచున్న కాలేజీలలో 20 మందికిపైగా విద్యార్థినులున్నచో కనీసం ఒక ఉపాధ్యాయినైన నియమించాలని విశ్వవిద్యాలయంవారు నిర్ణయించిరి.

టారు ట్రాన్సుపోర్టర్లు తమ కార్మికులకు కనీసపు సౌకర్యాలుకూడా కల్గించుటకు పూనుకొనుచున్నట్లులేదు. డ్రైవర్లకు, కండక్టర్లకు, మెకానిక్కులకు, యూనిఫారములు ఉండవు. ప్రావిడెంటు ఫండు ఏర్పాటులేదు. విశ్రాంతి భవనములు, ఫస్టు ఎయిడు ఉండవు. ఉపాహారశాలలు బస్సులు ఆగే స్థానాలలో ఏర్పాటులేదు. ఈవుద్యోగులకు ఒక కంపెనీనుండి మరొక కంపెనీకి ట్రాన్సఫరు సౌకర్యములు కలిగించాలి. వాళ్లకు బైస్కిలు ఇచ్చుటకు కొంత ప్రయత్నించాలి. ఇలాంటి సౌకర్యములు నిర్బంధముగా తమ ఉద్యోగులకు కల్పించాలని నేను ఎసెంబ్లీలో సవరణ పెడితే ప్రభుత్వము దానిని ఎదిరించింది. యిప్పుడు ట్రాన్సుపోర్టర్లైనా తమబాధ్యతలను నిర్వర్తించేందుకు పూనుకోవాలి ఈ రోజున ప్రభుత్వ రైల్వేలు కోరేది ఏమిటి? మోటారు ట్రాన్సుపోర్టును తొలగించాలని కాదు దానిని తామే నడపాలనియు కాదు ప్రభుత్వమే దానిని నడిపేటట్లయితే కొంతవరకు దానిని కంట్రోలు చేయగలమని అనకోవచ్చు. కాని వారి ఇప్పటి ఎత్తు అది కాదు. మోటారు ట్రాన్సుపోరు ప్రయివేటు పరిశ్రమగానే వుండాలట ఒక్కొక్క ట్రాన్సుపోర్టరును లాగి అతని ఆర్థిక బలహీనతను ఉపయోగించుకొని సర్వాధికారులైన మోటారు ట్రాన్సుపోర్టు కంట్రోలర్ల పంకుబలితో రహస్యంగా మోటారు ట్రాన్సుపోర్టు పరిశ్రమ కంట్రోలులో 51% తమ స్వాధీనము చేసుకోవలెనని వారి ఎత్తు ఈ ఆట సాగినట్లయితే ప్రజలకు చాలనష్టము కల్గుతుంది. రైల్వేలే మోటారు ట్రాన్సుపోర్టు ఏ రేట్ల ప్రకారం, ఏ రూటు మీద నడపవాలో నిర్ణయిస్తుంది. దానితో రైల్వేలకు పోటీ లేకుండా పోతుంది. ఇక అప్పుడు రైల్వేలు మోటారు ట్రాన్సుపోర్టు రెండు చేరి ప్రజలను పీల్చి పిప్పిచేస్తాయి. ఈ వస్తు మనం సాగనీయరాదు.

పంజాబులో ఉన్నటువంటనే మనమోటారు ట్రాన్సుపోర్టర్లు లో ఆపరేటివు ట్రాన్సుపోర్టు సంస్థల నేర్పాటు చేసుకోవాలి తగినంత పెట్టుబడిచేకూర్చుకోవాలి. దొంకలాభాలకొరకు కాక తమతమ కుటుంబాలు ఉద్యోగులు గౌరవంగా జీవించేటంకి ప్రయాణాలు వస్తువుల రవాణా కోసుకునే ప్రజలకు సౌకర్యాలు చేయుటకు పూనుకోవాలి. ఇప్పటికంటే ఒక్క నియమితరేటుకు మించిన లాభాన్ని ప్రభుత్వానికి అధికలాభాలవ్యాగా ఇచ్చుటకు ఇక మంచి ఆటి సౌకర్యాలను పరిశ్రమలో పనిచేసేవారికి పరిశ్రమను నడుపుకొనేవారికి అందకి ఆర్థికాభివృద్ధికి సంస్థను నిర్మాణంచేసే పారిక సంస్థకు అందనే నేనే మోటారు ట్రాన్సుపోర్టర్లకు జాతీయుల సహాయసహకారములు లభించగలవు.

కాటాకూలి కమిషను కాదు

సివిలు సప్లయిల కమిషనరు నిర్ణయం

మద్రాసు, అక్టోబరు 24: ఇటీవల ఏలూరులోని చెవలం వెంకటస్వామిగారిపై ఆహారపదార్థాల కంట్రోలు ఆర్డరు క్రింద కమర్షియలు డిపార్టుమెంటు గారు పెట్టిన కేసు సందర్భంలో, వెంకటస్వామిగారి న్యాయవాది రాంపల్లి సుబ్బారావుగారు మద్రాసులోని సీలు రుపయి కమిషనరుగారిని సందర్శించి ధాన్యాల వ్యాపారంలో కాటాకూలిక్రింద ఇచ్చిన సొమ్ములు కమిషనుగ పరిగణించకూడదనియు, ఇట్టివారలను కమిషను ఏజంటులుగ పరిగణించకూడదనియు, అట్టివారికి లైసెన్సు పొంద నవసరంలేదనియు, కాళ్ల వెంకటస్వామిగారిపై పెట్టిన కేసు చెల్లదనియు వాదించిరి.

సీలు రుపయి కమిషనరు ఈ వాదమును అంగీకరించి వెంకటస్వామిగారిపై పెట్టిన కేసును ఉపసంహరించుటకు ఉత్తరువులు గావించిరి.

పత్రికారచయితల పరిషత్తులు

సంపాదకులు ఆలోచించారు

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ఇండియన్ అండ్ ఈస్టర్నను న్యూస్ పేపరు సొసైటీవారు దేవదాసుగాంధీగారి అధ్యక్షతన న్యూఢిల్లీ ఇంపీరియల్ హోటలులో అక్టోబరు 23, 24 వ తేదీలలో సమావేశమయ్యారు దేశంలోని పత్రికా రచయితల రాష్ట్ర సంఘాలకు, నివారణనేనే సిద్ధాంతాలను గూర్చి, ఇతర వ్యవహారాలను గూర్చి ఆలోచించారు.

గ్రామోద్యోగుల సభా నిషేధము

బల్లాసభలకుగూడ వర్తించును

మదరాసు, అక్టోబరు 24: గ్రామోద్యోగులు సంఘ వార్షిక సమావేశము జరుగకుండ చూడవలసినదని మదరాసు ప్రభుత్వంవారు ఒక్క మదరాసు కలక్టరుకేగాక, జిల్లాలకుకూడ జరుగకుండా చూడవలెనని సమావేశాలు నిరుత్సాహపరచవలెనని, అన్నిజిల్లాల కలక్టరులకు ఉత్తరువు చేసినట్లు అధికారికత్యా తెలియుచున్నది ఇందుకు కారణం రాకపోకల సౌకర్యాలు ప్రస్తుతం సరిగాలేకపోవుటయని తెలుపబడెను.

గోదావరి డెల్టాలో ఎక్కువ సాగు

7574 ఎకరాలకు నీరు యిచ్చుట

గోదావరి తూర్పు డెల్టాయందు 1944 లో 6189 ఎకరాలు 1945లో 7574 ఎకరాలు ఆదనంగా రెండోపంటకు నీటి సాగు సదుపాయాలు సంగుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ఇతరచోట్ల అవసరాలు తీరిన పిమ్మటనే యీ ప్రాంతాలకు నీరొసంగబడును.

రోడ్లకు గ్రాంటులు

రోడ్లు వగైరా పనులకై జిల్లాబోర్డులకు యీ దిగువరీతి ప్రభుత్వంవారు గ్రాంటులొసగిరి:—

తూ. గోదావరి 1236 డ. కడప 127 నెల్లూరు 75,300 మొత్తం 76,723.

శ్రీనివర్తి వెంకట సుబ్బయ్యగారిపై కేసు

ఉపసంహరణ

కర్నూలు, అక్టోబరు 24: కర్నూలు జిల్లా నాయకులూ అ. భా. కాం. సంఘ సభ్యులైన శ్రీనివర్తి వెంకటసుబ్బయ్యగారి కేసు నేడు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు ఇ. ఎన్. నాగేశన్‌గారి యెదుట విచారణకు వచ్చినపుడు పోలీసులు కేసును ఉపసంహరించుకున్నారు. కర్నూలు జిల్లాలోని గ్రామోద్యోగులు రాజీనామా నివ్వాలనీ, విద్యార్థులు బళ్లు వదలెయ్యాలనీ శ్రీ వెంకటసుబ్బయ్యగారు విద్వేషకరపత్రాలు పంచిపెట్టారని పోలీసులు ఆరోపించారు. ఎత్తుకోవటంకోసం ఉపసంహరించుకోవటానికి అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు కోర్టువారి అనుమతి తీసుకున్నారు. దానిపై మేజస్ట్రేటు వెంకటసుబ్బయ్యగారిని క్రి. ప్రా. కోడ్ 494 శెక్షనుక్రింద వదలిపెట్టారు. విచారణ జరిగినంతకాలం కోర్టువారు తనుపచేసిన మర్యాదకు సుబ్బయ్యగారు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ జి. వెంకటసుబ్బయ్య శ్రీ గిరిరాం గారలు సుబ్బయ్యగారి తరఫువకాలాడారు.

ఈజిప్టులో ఈడెన్

కైరో, అక్టోబరు 24: బ్రిటిష్ దేశీయ కార్యదర్శి ఈడెన్ మాస్కోనుంచి తిరిగివచ్చాక కైరో వచ్చాడు; వచ్చి ఫరూక్ రాజును, ఈజిప్టు ప్రధాని మేహర్ పాషాను, విదేశాంగమంత్రిని చూశాడు. ముఖ్యప్రాధ్యాన్య బ్రిటిషు సలహాదారుతో సమావేశాలు ముగ్గురు ప్రస్తుత పరిస్థితులు చర్చించారట. జర్మనీ ఓటమికి తోడ్పడినట్లే జపాను ఓటమికిగూడా తోడ్పడుతామనీ, శాంతిసమావేశంలో తమకొక స్థానం కావాలనీ ప్రధాని అర్థించాడట ఈడెన్ ఈ వారంలోనే లండను చేరతాడు.

శత్రుయుద్ధనావల

ముప్రా

ఫిలిప్పీన్సువైపు వెళ్లుచుండగా మిత్రనావల దాడి

వాషింగటన్, అక్టోబరు 24: శత్రుయుద్ధనౌకలు, క్రూయిజర్లు అక్టోబరు 21 వ తేదీ ఫిలిప్పీన్స వైపు యూనిమూప్రదేశ సులూదీవుల్లోనుండా వెళ్లుచు డుటజూచి అమెరికా నౌకా విమానాలు బయలుదేరినవియు ఆ వివరాలు యింకాలు తెలియలేదనియు పెసిఫిక నౌకా సర్వసేనాని ప్రకటన దెలుపుచున్నది.

టెండరు నోటీసు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా 1944-45 సంవత్సరములో కృష్ణాజిల్లాబోర్డు పాఠశాలలకు కావలసిన మనూరు రు10,000 విలువగల ఖర్జూరపు పప్పు సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు 20-11-1944 తేది 4 గంటలలోపల సీలుకల పూడిలోనున్న కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసు భవనములో ప్రెసిడెంటుగారిచే గాని, కార్యదర్శి గారిచే గాని పుచ్చుకొనబడును. ఈ యూనివర్సిటీకి సంబంధించిన యేరియాలోని వారైయుండి, అర్హతకు తగిన పరీక్షకు హాజరయి యున్నవారికి మాత్రమే స్కాలరషిప్ యివ్వబడును. నిర్ణీత ఫారములో వ ఖాస్తులు బొంబాయి 10, మజ్‌గాన్ పీర్, ఐ. ఎం. ఎం. టి. ఎస్. "డఫరిన్" కెప్టెన్ నూపరిటెండెంటుగారి ద్వారా 1944 నవంబరు 30-వ తేదీ మించకుండా రిజిస్ట్రారుగారికి చేరులాగున పంపుకొనవలయును. నిర్ణీత దరఖాస్తు ఫారములు యీ ఆఫీసులో దొరకును.

కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు, గుంటూరు, 19-10-44

ప్రకటన

ఆంధ్ర యూనివర్సిటీ, గుంటూరు.

నావిగేషన్ మరియు మెట్రిక్ యిజనీరింగులో ట్రెయినింగుకు స్కాలరషిప్పు.

ఇండియన్ మర్చెంటైల్ మెరైన్ ట్రెయినింగు షిప్ "డఫరిన్"లో నావిగేషన్‌కు గాని, మెరైన్ యింజనీరింగుకు గాని, ట్రెయినింగు పొందుటకు, 1945 జనవరి నుండి మూడు సంవత్సరములవరకు నెలకు రు40/-ల విలువగల ఒక స్కాలరషిప్ యివ్వబడును. ఈ యూనివర్సిటీకి సంబంధించిన యేరియాలోని వారైయుండి, అర్హతకు తగిన పరీక్షకు హాజరయి యున్నవారికి మాత్రమే స్కాలరషిప్ యివ్వబడును. నిర్ణీత ఫారములో వ ఖాస్తులు బొంబాయి 10, మజ్‌గాన్ పీర్, ఐ. ఎం. ఎం. టి. ఎస్. "డఫరిన్" కెప్టెన్ సూపరింటెండెంటుగారి ద్వారా 1944 నవంబరు 30-వ తేదీ మించకుండా రిజిస్ట్రారుగారికి చేరులాగున పంపుకొనవలయును. నిర్ణీత దరఖాస్తు ఫారములు యీ ఆఫీసులో దొరకును.

కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు, గుంటూరు, 19-10-44

బోలోహార్కు డైమండ్ ఫర్నిస్
చెన్నిస్ వజ్రములు
ఉన్నతమైన తయారింపు.
యిన్‌వెంటర్స్:
చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

మద్రాస్ ప్రొవిన్షియల్ టెక్స్‌టైల్ కమిషనరుగారి నోటిఫికేషను

మద్రాసు మిల్లు స్టాండర్డుగుడ్డల (పంపకము, అమ్మకముల కంట్రోలు) ఆర్డరు, 1943 కు షెడ్యూలులో తెల్పబడిన లైసెన్సు నిబంధనలలో 12-వ నిబంధనక్రింద, పై ఆర్డరుక్రింద లైసెన్సు పొందియున్న ప్రతివారును ది 31-10-1944 వ వ్యాపారము ముగించినప్పటికి తమవద్ద అమ్మక మిగిలియున్న మిల్లు స్టాండర్డుబట్టల స్టాకులనుగురించి ఈ క్రింద నమోనా ఎంట్రీలతో యిచ్చియున్న ఫారములో ఒక స్టేటుమెంటును యివ్వవలెనని ప్రొవిన్షియల్ టెక్స్‌టైల్ కమిషనరుగారు యిందుమూలముగా తెల్పుచున్నారు.

జిల్లా:— తాలూకా:—

లైసెన్సుదారుని పేరు, అడ్రసు:

ది 31—10—44 న వ్యాపారము ముగియునప్పటికి అమ్మక మిగిలియున్న మిల్లు స్టాండర్డుగుడ్డ స్టేటుమెంటు.

గ్రూపు	ఐటం నెం.	గుడ్డ వర్ణన - కొలతలు	అమ్మక మిగిలియున్న మొత్తము (గజములు)
(1)	(2)	(3)	(4)
STD—14	7	డ్రిల్లు-29½" × 40 గజములు	100
STD—20	5	షర్టింగు-35" × 38 గజములు	250
STD—20	7	ధోవతి-49" × 10/2 గజములు. 1/8" అంచులు	1000
STD—40	29	చీర-1" అంచు—44" × 8/1 గజములు	240

గమనిక:—తెలుపుచేయబడిన, లేక రంగువేయబడిన, లేక చేతిఅద్దకము చేయబడిన మిల్లు స్టాండర్డుబట్టలయొక్క అమ్మక మిగిలిపోయిన స్టాకును, అనే ఏ అయిటంకు, గ్రూపుకు చెందునో వాటికి సంబంధించిన అంకెలలో తెలుపవలెను.

2. స్టేటుమెంటు మూడుప్రతులుగ తయారుచేయవలెను. ఒకప్రతి తమ తాలూకా తహసీల్దారుగారికిని, ఒకటి తమ జిల్లాకలెక్టరుగారికిని, మిగిలినది మద్రాసు ప్రొవిన్షియల్ టెక్స్‌టైలు కమిషనరుగారికిని పంపవలెను. మద్రాసు సిటీలోని లైసెన్సుదారులు రెండుప్రతులు మాత్రమే ఒకటి మద్రాసు కమర్షియల్ టాక్సు ఆఫీసరుగారికి రెండవది మద్రాసు ప్రొవిన్షియల్ టెక్స్‌టైల్ కమిషనరుగారికి పంపవలెను.

3. స్టేటుమెంటు ది 31-10-44 న వ్యాపారము ముగిసినపిమ్మట తయారుచేసి మనిషిద్వారాగాని, పోస్టుద్వారాగాని ది 1-11-44 న పంపవలెను. మనిషిద్వారా పంపినచో అది ఏ అధికారికి పంపబడినదో, వారివద్దనుంచి అది-అందినట్లు చీటీ నేకరించవలెను. పోస్టుద్వారా పంపినచో సర్టిఫికేట్ ఆఫ్ పోస్టింగులు తీసికొనవలెను.

4. ఈ స్టేటుమెంటు యివ్వనివారుగాని, సక్రమముగాలేని స్టేటుమెంటు యిచ్చినవారుగాని ఇండియారక్షణ నిబంధన 81 (4) క్రింద శిక్షింపబడగలరని గమనించవలెను.

యస్. వెంకటేశ్వరన్,
ప్రొవిన్షియల్ టెక్స్‌టైల్ కమిషనరు.

కాంగ్రెసు నాయకులు ఎక్కువశ్రద్ధచూపవలెను

శ్రీ వుయ్యూరు కుమారరాజా వారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 23: ఆంధ్రమహాసభవారికి గవర్నరుగారు ఇచ్చిన జబాబు ఆశ్చర్యమును కలుగజేయుచున్నది. తదితర విషయములు అటుండనిండు. ఆంధ్రరాష్ట్రిమంటే రాయలసీమసోదరులకు యిష్టము లేదని, ఒక అభ్యంతరము. బళ్లారిజిల్లాలో జరిగిన ఆంధ్రమహాసభకు వెళ్లినవారికిగాని అచ్చట జరిగిన కార్యక్రమపు సారాంశమును గ్రహించినవారికిగాని ఈ సంగతి కలుగదు. ప్రజాప్రభుత్వము కాదు గనక మన ఉద్యమము కూడ ఆటంకము కలుగజేయుటే ముఖ్యోద్దేశము గనక ఈ లేనిపోని అభ్యంతరములు, ఆంధ్రరాష్ట్రము యిచ్చుటకు ప్రభుత్వమునకు ఇష్టములేక పోవుటకు తదితర కారణములు యేమైన ఉండినను వుండవచ్చు.

ఈ సమస్య విషయములో కాంగ్రెసు నాయకులు ఇప్పుడు చూపుచున్న శ్రద్ధ కంటే, ఎక్కువ శ్రద్ధ చూపుట చాలా అవసరము. ఆచార్యరంగాగారు ఈ విషయములో వారి సమస్యలను ప్రకటించినారు. ఈ విధముగానే తదితర నాయకులుకూడా వారి అభిప్రాయములను దయచేయుదురు గాకయని నేను ఆశించుచున్నాను.

ఆంధ్రమహాసభ ఉపసంఘమువారు రాయలసీమపర్యటనము చేసి వచ్చినారు. వీరు రాయలసీమసోదరులలో ఒకవేళ నిజమయిన సందేహము లేమైనఉన్నయెడల వాటినన్నిటిని నివారణచేయగలరు. రాయలసీమసోదరులు వీరి కిచ్చిన అఖండ సన్మానమే వారి హృదయాంతర్గతభావ ప్రకటనా సూచకము. హృదయాన్వేషణమే సత్యాన్వేషణపరులకు ప్రబల సాక్ష్యము. రాయలసీమసోదరులు నిష్కళంకహృదయులు ఈమోసమును పూర్తిగా గ్రహింతురుగాక.

అంధ్రరాష్ట్ర దీక్షాదినం

బెంగుళూరులో

అక్టోబరు 23: ఆంధ్ర కిశోర మండలి వారి యాజమాన్యమున మండలి భవనమున శ్రీ పి. హెచ్. జగదీశచంద్ర రాయల అధ్యక్షతను ఆంధ్ర దీక్షా దినసభ జరిగినది. ఆంధ్రమహాసభవారు మంజూరుచేసిన తీర్మానములను బలపరచుచు ఆంధ్రరాష్ట్రమును శీఘ్రముగా స్థాపించవలెనని సూచించిరి.

నిడుబ్రోలులో

అక్టోబరు 23: ఆంధ్రరాష్ట్ర దీక్షా దినము 23 వ సాయంత్రము రామానీడు విద్యాలయములో శ్రీ మాకినేని వీరయ్యగారి అధ్యక్షతక్రింద జరిగెను.

శ్రీ కె. యల్. సింహ, తుమ్మల కోటయ్యగార్లు ఆంధ్రరాష్ట్ర ఆవశ్యకతను గూర్చి చెప్పిరి.

ఆంధ్రమహాసభ తిరుపతితీర్మానమును బలపరుచుచూ తీర్మానించబడెను.

(స్వ. వి.)

లయోలాకాలేజి విద్యార్థులు

లయోలా కళాశాల ఆంధ్ర విద్యార్థులు సమావేశమై ఆంధ్రుల యెడల ప్రభుత్వము చూపిన చర్యను తీవ్రముగా ఖండించుచు తీర్మానము చేసిరి.

రైల్వేకంపెనీని దగాచేసిన నేరము

చీరాల, అక్టోబరు 22: సబ్ మేజస్ట్రేటు టి. త్రియంబకంగారు బిట్రగుంట వాస్తవ్యుడు లూడగాల కనకయ్య అను నతనిపై రైల్వేవారు తెచ్చిన మోసపుకేసులో విచారించి ఇండియన్ రైల్వే ఆక్టు 112 (ఎ) ఐ. పి. సి. 419 సెక్షన్ల క్రింద నేరముచేసెనని ముద్దాయికి రూ 50/- జరిమానా విధించిరి. జరిమానా కట్టనిచో 2 మాసములు కఠినశిక్ష భరించు మనిరి.

ముద్దాయి 7-12-43 తే బిట్రగుంట ఇంజను షెడ్‌లో క్లీనరుగా పనిచేయుచున్న కె. పురుషోత్తంగారిచేత ఇవ్వబడిన బ్యాసుతో 7-12-43 తే ఉదయం బిట్రగుంటకు పోవుచుండగా రైల్వే టికెట్టు ఎక్సామినర్ చిన్నగంజాలో కనగాని ముద్దాయిని విచారించగా తాను కె. పురుషోత్తమని దల్పాటు దమిలా అతడు పురుషోత్తముకాడని తెలిసినది. అందువల్ల రైల్వే ప్రాసిక్యూటింగ్ ఇన్‌స్పెక్టరు శ్రీయుత రంగబ్రహ్మారావుగారు ప్రాసిక్యూషన్ నడిపిరి. స్వ. వి.

శ్రీ మన్నవపట్టాభిరామశాస్త్రి

కవివర్యునకు 'కవికోకిల' బిరుదు

వెనుకుటిల్లి, అక్టోబరు 19: శ్రీ మన్నవ వెంకటరాధాకృష్ణశర్మగారు, వారి శిష్యబృందము ప్రేమతో కుసుల, రమాదేవి గార్లతో దాదాపు యీప్రాంతాల ఒక నెలరోజుల నృత్యాలు, గీతికావళులు, కళోత్సవప్రదర్శనాలు ప్రజానురంజకముగా గావింపుచుండిరి. ఈనెల 17 వ తేదీన శ్రీ యువజన గ్రంథాలయావరణయందు సకింద్రాబాద్ నివాసులగు శ్రీ ఆర్. రామేశ్వరశాస్త్రి బి. ఎ. యల్. గారి అధ్యక్షతన శ్రీ ఆర్. వి. సుబ్బయ్యగారికి తాము రచించిన 'సుగుణస్వప్నము' అను ఖండకావ్య కుంకితము నర్పించిరి.

వీరవాసరంలో హైస్కూలు

స్థాపనకు కృషి

భీమవరం, అక్టోబరు 21: యిచ్చటికి సుమారు యేడుమైళ్లదూరములో వున్న వీరవాసరంలో మిడిలుస్కూలు మాత్రం చాలకాలంనుండి వుంటూ హైస్కూలు లేకపోవుట బాలురు, బాలికలు చాల యిబ్బంది పడుచున్నందున, సదరు మిడిలు స్కూలును హైస్కూలుగా మార్చవలసినదిగా కోరుతూ సదరు ఫిర్కా ప్రజలు శ్రీ మద్దాల రామకృష్ణమ్మగారి అధ్యక్షతను పరకమిటీగా యేర్పడి చాల కృషిచేయుచు నిన్నటి రోజున పెద్దసభ యేర్పాటుచేసినారు. జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ గ్రంథి వెంకటరెడ్డి నాయుడుగారు అధ్యక్షత వహించినారు. డిప్యూటి కలెక్టరు శ్రీమహ్మద్ అహసాన్ డీన్ సాహెబుగారు సభను ప్రారంభించినారు. కమిటీవారు అవసరమైన సొమ్ము ఖర్చుపెట్టి కావలసిన భవనములు కట్టించి యిచ్చుటకు సిద్ధముగావున్నామని తెలియజేయగా, శ్రీ అధ్యక్షులవారు, సదరు వుద్దేశ్యము చాల బాగున్నదనిన్ని, హైస్కూలును స్థాపించినందుపుటకు, బోర్డువారికి యిచ్చిన అభ్యంతరములేదనిన్ని, చెప్పినారు. యిందు విషయమై విద్యాశాఖాధికారులు యెట్టి ఆటంకములు లేకుండా త్వరలో భవనము నిర్మాణం చేసియందల వచ్చు జూలైనెలకు 4 ఫారం క్లాసు నడిపెదనని శ్రీ రెడ్డి నాయుడుగారు చెప్పినారు. అనంతరం శ్రీ రాయసం వెంకట్రామయ్య, పోదూరి జోగయ్య దగ్గా వెంకట్రామయ్యగార్లు వగైరా ప్రముఖులు మాట్లాడినారు. తీర్మానములు వగైరా విందులతో సభ జయప్రదముగా జరిగినది. ఒ. వి.

లైసెన్సులేకుండా రివాల్వరు

ఉంచుకొన్నందుకు జరిమానా

విశాఖపట్నం, అక్టోబరు 20: ఒక ఓడలోని సెకండ్ ఆఫీసర్ వి. స్ప్రింగర్ గారు లైసెన్సులేకుండా రివాల్వరును ఉంచుకొనుట కనిపెట్టి కట్టమన్న పదిన స్పెక్టరు శ్రీ కె. యస్. నజరుల్లాగారు స్ప్రింగరుగారిని పోలీసువారికి వప్పగించగా వీరిపై పోలీసువారు స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ డి. ధనసింగుగారి వద్ద కేసుపెట్టిరి. శ్రీ ధనసింగుగారు స్ప్రింగరుగారికి లైసెన్సులేకుండ రివాల్వరును ఉంచుకొన్నందుకు రు 50 లు జరిమానా లేక ఒకమాసం విడిఖైదు విధించుచు తీర్పు నొసంగిరి. (స్వ. వి.)

తలలేని శవము

తెనాలి, అక్టోబరు 19: తెనాలి రైలు పట్టాలకడ్డ (పిపాడు రోడ్డులో) తల కాయకోసిన కళేబరము కనబడెను. యీ సందర్భంలో రైల్వేపోలీసువారు సదరు శవమును పంచాయతీ గావించి టవున్ పోలీసువారికి రిపోర్టు గావించిరి. పోలీసువారు సదరు కేసును దర్యాప్తు గావించుచున్నారు.

తెనాలిలో అరెస్టు

తెనాలి, అక్టోబర్ 22: తెనాలి మారిసుపేట రైల్వే పట్టాలకడ్డ తలలేని శవము దొరికిన సందర్భములో తెనాలి పోలీసువారు మేకల రామారావు అను నాతనిని అరెస్టుగావించి సబ్ జైలులో నుంచిరి.

జట్కా—వారి తగువు

ఒకరి మరణము

కడప, అక్టోబరు 21: నిన్న రాత్రి కడప టవున్ పోలీసుస్టేషను దగ్గరలోనుండు స్టూలుపుబండ్ల పెట్టవద్ద ఇద్దరు గుర్రబండ్ల వాడ్లు బుడన్‌సాహెబ్, రంతూమియ్యా అనువారలు ఒక ప్రయాణికుని తమబండిలో ఎక్కవలెనని ఒకరు, తనబండిలో ఎక్కవలెనని మరియొకరు తగవులాడుకొనిరి. రంతూమియ్యా అనునతని బుడన్‌సాహెబ్ కొట్టగా రంతూమియ్యా పడిపోయినట్టుగా పోలీసువారు ఎంచి, బుడన్‌సాహెబ్‌ను అరెస్టుచేసి ఉన్నారు. (స్వ. వి.)

నెల్లూరుజిల్లా రైతుసంఘ సమావేశం

22-10-44 వ తేదీ నెల్లూరుజిల్లా రైతు సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం నెల్లూరులో రైతుసంఘ ఆఫీసులో శ్రీ వకుళాభరణం అప్పణాచార్యులగారి అధ్యక్షతన జరుపబడి దండు నారాయణరాజుగారిమృతికి సానుభూతి తెలుపును, రాజకీయ ఖైదీలను విడుదల చేయమని, ధ్యాంధర రు. 14 ఉండవలెనని తీర్మానించిరి.

కవిసమ్మేళనము

కడప, అక్టోబరు 21: నిన్న జరిగిన కడప మునిసిపల్ సభలో, మలేరియా నివారణకై ఇన్నూరును ఖర్చుపెట్టుటకై రు. 2000/-లు వెచ్చించుటకు ప్రభుత్వమువారు వెంటనే ద్రవ్యసహాయ మొసగగల ననియు పని ప్రారంభించుటకు అనుమతి ఒసగవలెననియు ఒక తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

25వ మదరాసు రాష్ట్రీయసహకారసభ

మద్రాసులో 28,29 తేదీలలో జరుగును

మదరాసు రాష్ట్రీయ యూనియను సంయుక్తకార్యదర్శి, శ్రీ నరసింహదేవర పత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు:

25 వ మదరాసు రాష్ట్రీయ సహకార మహాసభ రాష్ట్రీయ యూనియను వార్షిక మహాజనసభ యీ నెల 28, 29 తేదీలలో మదరాసులో జరుగనైయున్నది. ఆంధ్రదేశ సహకారసంస్థలనుంచి వచ్చు ప్రతినిధులు సభలు నూతనపచ్చయప్పకళాశాలలో జరుగును గావున యీ కళాశాలకు చేరునుద్గమ బాగుగ గమనింపవలసియున్నది. 27 వ తేదీనుంచి 28 వ తేదీలలో వచ్చు రైళ్లకు సెంట్రలుస్టేషనువద్ద దిగు ప్రతినిధులకు సహాయార్థము బాలభటులు నియోగింపబడిరి. ప్రత్యేకము సెంట్రలుస్టేషనునుంచి కళాశాల ఆవరణకు తోడ్కొనిపోవుటకు బస్సులు యేర్పాటు చేయబడినవి. వచ్చే ప్రతినిధులందరకు కళాశాలలోని విశాలమైన గదులు 'ఎలక్ట్రిసిటీ' దీపములతో బసకు ఏర్పాటుచేయబడినవి. భోజనవసతులు ప్రత్యేకముగా కళాశాల హాస్టలులో ఏర్పాటైనవి. ప్రత్యేకబస్సు సిద్ధముగా లేని చో ప్రయాణీకులు సెంట్రలు స్టేషనునుంచి అరంజకరై బస్సుమీద కళాశాల ఎదుట దిగవచ్చును. బస్సు సెంట్రల్ స్టేషను ఎదుట వచ్చయ్యప్ప కళాశాల చేరవచ్చును. పట్టణములో లేమనింగు అమలులో నుండుటచే భోజనాదివసతులకు యిబ్బందిగా నుండును. అందుచే ప్రతినిధులెల్లరు ఆహ్వాన సంఘమువారు యేర్పాటుచేసిన కళాశాల బసలలో యుండి భోజనములు యిక్కడనే చేయుట శ్రమలేకుండును. కొనప్రతినిధులు కళాశాలచేరుటకు మార్గము గమనించి ముందుగ ఒకరోజు చేరుట యుత్తమము.

బళ్లారిజిల్లా రైతుమహాసభ

ఈనెల 30 వ తేదీ ఆలూరు తాలూకా రామదుర్గము గ్రామములో ప్రథమ జిల్లా రైతుమహాసభ, అనంతపురం రైతుసంఘాధ్యక్షులైన టి. నాగిరెడ్డిగారి అధ్యక్షతనూ, జరుగును. బళ్లారి జిల్లాబోర్డు సభ్యులైన, చిన్న అన్నయ్యగారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా, పలుకుబడికలిగిన పలువురు రెడ్డి నాయకులున్న ఆహ్వానసంఘ మేర్పాటైంది.

అ. భా. ఆయుర్వేద వైద్య సమ్మేళన మహాసభ

బెజవాడ, అక్టోబరు 23: 21 వ తేదీన రామమోహన గ్రంథాలయహాలులో పై మహాసభకు ఆహ్వానసంఘ కార్యదర్శులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతను సమావేశమై, ఆయుర్వేద సమ్మేళన మహాసభను బెజవాడ మునిసిపలు స్కూలులో డిశంబరు 26 నుంచి జనవరి మొదటి తేదీవరకు జరుపునట్లు నిర్ణయించెను. శాస్త్ర, తర్క, విద్యా సంబంధమైన ప్రదర్శనములుకూడ ఏర్పాటు చేయబడునని పదురణాధికారి వ్రాయుచున్నాడు.

కవిసన్మానము

మండపేట, అక్టోబరు 22: మండపేటలో ఈనెల 29, 30 తేదీలలో కవి, పండితులు జేవులపల్లి నరసింహశాస్త్రిగారికి కవి సమ్మాన మహోత్సవము జరుగును. ఆ సందర్భమున శ్రీ మహామహోపాధ్యాయ, కవి సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు అధ్యక్షత వహింతురు. శ్రీ కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి, పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి మొదలగువారు సభలో పాల్గొందురు.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ

ఆంధ్రరాష్ట్రవిద్యార్థిమహాసభ నవంబరు 10, 11, 12 వ తేదీలలో జరుగుతుంది. ప్రారంభోత్సవం జరుపవలసిందని శ్రీ ఖాసాసుబ్బారావుగారిని పై సంఘంవారు కోరారు.

చింతలపూడి తాలూకా మహాసభ

30-10-44 వ తేదీ గూడెంలో తాలూకా రైతు మహాసభ జరుపుటకు నిశ్చయించబడినది.

మహాసభాధ్యక్షులుగ శ్రీ పామిశెట్టి సుబ్బారావు రెడ్డిగార్ని, అధ్యక్షులుగ శ్రీ గొట్టిపాటి వెంకట సుబ్బయ్యగార్ని (ఆంధ్రరైతు సంఘం (రిజిష్టర్డు) అధ్యక్షులు) పతాకోత్సవమునకు పి॥ గో॥ జిల్లా కాంగ్రెసు ప్రముఖులు శ్రీ గెడ్డా రఘునాయకులుగార్ని ఆహ్వానించుటకు నిశ్చయించడమైనది. ఆహ్వానసంఘమునకు గారపాటి వీరయ్యగారు అధ్యక్షులు.

కస్తూరిబా నిధి ఆంధ్రకమిటి

ఆంధ్రరాష్ట్ర కస్తూరిబా స్మారకనిధి కమిటి సమావేశము ఈ నెల 29 వ తేదీ బెజవాడలో నల్లపలి రాజాగారి బంగళాలో మధ్యాహ్న 2 గం॥ కు జరుగును. జిల్లా కమిటీ సభ్యులు విరాళము లిచ్చినవారు, రాష్ట్ర కమిటి సభ్యులు సమావేశమునకు తప్పక రావలెనని సుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు వ్రాయుచున్నారు.

TELE: No. '31449' GRAMS: 'GOELFRIEND'
'ఐశ్వర్యరహస్యము'
మా బొంబేవ్యాపార డెయిలీ రిపోర్టు, వ్యాపారధరతులు చూడుడు.
పేరొందిన పురాతన సంస్థ.
GOEL BROTHERS & CO., LTD.,
(నవసారి చేంబర్సు, ఫోర్టు, బొంబాయి.)
రెడీ, ఫార్వార్డు, కాటన్, గోల్డు, సిల్వర్, హోస్సెయిర్, కిరానా వగైరాల డీలర్లు.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!
మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, కీళ్లవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు ఈ అద్భుతమైన మూలికా నికాలములో వాటి మృత్యుముఖమునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్‌యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన సల్లకోరియొక్క ముఖ్యాగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారుచేయబడినది. ఆలస్యము కాకమునుపే, వ్యాధి ముంచుకువచ్చి లోగిని నిరాశ్రయంకి తినికొని వాకముసుపే, యీ మూలికా వారి తమ్ము తాము కాపాడుకొనుడు.
వే. పి. కునారా కరూపన్ వైద్యాధికారియర్. ఖరీదు పౌ॥ 1-కి 4/-లు. ప్యాకింగ్ పోస్టేజిచేరు. వి. పి. ఆర్డరు పెంటనే గమనింపబడును. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.

నవలలు-నాటకములు-కథలు-
నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

కుష్ఠు, బొల్లివగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

నౌకాబలానికి కళ్లు, చెవులు వీరే
ఆర్. ఐ. ఎన్. లోని సిగ్నల్‌మెన్, టెలిగ్రాఫిస్టుల సామర్థ్యమూలంగానే భారత నౌకాబలం నేడు మన కోస్తాలను సంరక్షిస్తూ, ఇండియా యుద్ధకృషికి అతి ముఖ్యమైన ప్రధాన రహదారులను కాపాడగలుగుతున్నది. దృఢకాయులు, విద్యావంతులు అగు యువకులు సిగ్నల్‌మెన్‌గాను, టెలిగ్రాఫిస్టులుగాను తరిఫీదు కాదలచినవారు వెంటనే మాకు కావాలి. యువకులు ఈ అపూర్వావకాశాన్ని ఉపయోగించుకుని, ఇట్టి సాంకేతిక విద్యలో ఉచితంగా ఒకటోరకమైన తరిఫీదుపొందినచో, వారు మున్ముందు పెద్దపెద్ద ఉద్యోగాలు నిర్వహించడానికి యోగ్యతకలిగి వుంటారు.
జీతం:—సాధారణ సిగ్నల్‌మెన్‌కు, టెలిగ్రాఫిస్టులకు ప్రారంభవేతనం నెలకు రు. 60/- నుండి క్రమేణా రు. 110/-వరకు హెచ్చుతుంది.
వయఃపరిమితి:—17½ మొదలు 26 సంవత్సరాల మధ్యవయసు వుండాలి.
విద్య:—మెట్రిక్యులేషన్, లేక తత్తుల్యమైన పరీక్ష, మంచి దస్తూరి, బాగా ఇంగ్లీషు వ్రాయగలిగి వుండడం ముఖ్యం.
అభివృద్ధికి అవకాశాలు:—సామర్థ్యం, సత్ప్రవర్తన, నాయకత్వ శక్తిని బట్టి హెచ్చు జీతంతో పై పదవులలోనికి ప్రమోషన్ పొందవచ్చును. వారంట్ రాంకులలోనికి ప్రమోషనై, తదనుగుణంగా నెలకు రు. 300/- మొదలు రు. 460/- వరకు జీతం సంపాదించే అవకాశం కూడా వుంటుంది
అలవెన్సులు:—మంచి జీతంతోపాటు సిగ్నల్‌మెన్‌కు, టెలిగ్రాఫిస్టులకు ఈ క్రిందివికూడా లభిస్తాయి: ఉచితంగా దుస్తులు, ఆహారం, వసతి, వైద్యసౌకర్యాలు... డెఫర్డు వేతనం...సత్ప్రవర్తన వేతనం...అదనపు డ్యూటీ అలవెన్సు... బేటా...ఎక్స్ పాట్రియేషన్ అలవెన్సు...అదనపు అలవెన్సులు - ప్రత్యేక పరిజ్ఞానాన్ని బట్టి...ఉచిత ప్రయాణ సౌకర్యాలతో నెలవు.
పింఛనులు:—పెన్షనులు 15 సం॥ ల సర్వీసు తరువాత యివ్వబడును. అంగవైకల్య పింఛను, కుటుంబీక పింఛను, కుటుంబాలకు విరాళాలు, మొదలైన సదుపాయాలు అంగవైకల్యముగాని, మరణముగాని నావికోద్యోగమున సంభవించినప్పుడు యివ్వబడును.
ఆర్. ఐ. ఎన్.
భారతనౌకాబలం
మదరాసు:—పుదుపేట లైన్సు, పౌంటన్‌రోడ్డు.
బెజవాడ:—బందరురోడ్డు.
విశాఖపట్టణం:—ఆంధ్ర యింజనీరింగ్ వర్క్సు బిల్డింగ్సు, విశాఖపట్టణము (వాల్తేరు ఆర్. ఎస్.)
A. A. A. 707.

శ్రీజగదీశ్ ఫిల్మ్స్ వారి

తానిల్దారు

పాటలు



"హిస్ మాస్టర్స్ వాయ్స్"

★ శ్రీమతి భానుమతి ★ కృష్ణకుమారి

★ బాలత్రిపురసుందరి ★ వి. జే. వర్మ

★ ఎం. ఎస్. రామారావు

పాడినవి N. 18749-53

క్రొత్త డ్యూయెట్ రికార్డులు

మాస్టర్ వి. జే. వర్మ & శ్రీమతి బి. రాజరత్నం	ప్రొఫెసర్ బి. అప్పలస్వామి & అంజనీబాయి
N. 18747 { కొచ్చే ఆలలు / ఉగవోయీ	N. 18748 { నావల్ల నేర మేమి పెళ్లమా / నాయుకు బావ

సూదుల క్రొత్త ధరలు

"హెచ్. ఎం. వి." హైస్పిడెలిటి 10 సూదుల పాకెట్ 1-కి రూ. 1/8/-

"హెచ్. ఎం. వి." ఉక్కు సూదులు 200 సూదుల డబ్బీ 1-కి రూ. 1/8/-

ట్విస్ట్ ఉక్కు సూదులు 200 సూదుల డబ్బీ 1-కి రూ. -/14/-

మంచి కాంతి! నాణ్యమైన రకం!! చౌక ధరలు!!!

ఇండియన్ "స్టార్లో" వజ్రములు

(రిజిష్టర్డు)

అన్ని సైజులలో తగ్గింపు రేట్లు.	½. 1. ½ & ¾	సైజు	100	స్టోనులకు	రు.	20/-
	2½. 3. 4 & 5	..	100	..	..	15/-
	6. 7. 8. 9 & 10	..	100	..	..	13/-
	11 to 20	..	100	..	..	12/-

ఎస్. జే. సుబ్రహ్మణ్యశెట్టి,

జాయలర్, :: తిరుచునాపల్లి.

ఆలసింపవద్దు!

పొదుపుకు, ఆదాకు ముఖ్యసాధనమయిన

సౌత్ యిండియా

కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ లి॥

యందు మీ జీవితమును భీమా చేసికొనుటకు వెంటనే ప్రయత్నించుటలో ఆలస్యము చేయవద్దు!

హెడ్డాఫీసు: పో. బా. 182, మదరాసు.

గృహరక్షణమును బలపరచుట

పురుషులే చేయవలసిన పని ఏదీ, ఆపని!

ఇదిగో, ఈమె ఏపనినైనను చేయ సిద్ధముగా నున్నది. ఇంటిలోగాని, ఆఫీసులోగాని ఎట్టి కఠినమయినపని నైనను చేయుటకు పటుత్వమున్నది. కొన్ని వారములక్రిందట జ్వరముచే నిళ్ళ క్షీణించుతురాలుగా నున్న ఈమె ఇప్పు డీపనులను చేయుటచూడ చాల ఆశ్చర్యము. అయితే ఆశ్చర్యపడ నవసరము లేదు. డాక్టర్లు ఈమెకు హార్లిక్సు ఇచ్చిరి. ఈమెవలె నేరు అనేకస్త్రీలు ఘనకార్యములనుచేయు టకుతూహలపడుచో నున్నారు. అయితే ఆ యుత్సాహములో శక్తిని, నరముల పటుత్వమును పోగొట్టుకొనుచున్నారు. అందువల్ల రోగములకు పాలగుచున్నారు. అట్టిసమయములో నిజమయిన మిత్రునివలె హార్లిక్స్ చాలా తోడ్పడును. జ్వరముచే క్షీణశక్తి తగ్గినప్పుడు శక్తిని, నష్టమును చేకూర్చు ఆహారము హార్లిక్సుతప్ప మరేదియు లేదు. కోల్పోయిన పటుత్వమును అచిరకాలములో చేకూర్చుటకు పదార్థములు దీనిలో నున్నవి. దీనిని సేవించిన నవయౌవనవంతు లగుదురు.

హార్లిక్స్ గొప్ప పత్రికలలో వారపత్రికలనుండి నేడు యదేచ్ఛగా వారబడు. రోగిష్టులకు, బిడ్డలకు అత్యావశ్యకమైనది. కాపుచేసినప్పుడు మాత్రమే కాని దపడొగింపుడు.

HORLICKS

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7. Thambu Chetty Street, G. T., Madras.

తూ. గో. జిల్లా ధాన్యంఉత్పత్తిదార్లసభ

కాకినాడ, అక్టోబరు 20: నిన్న సాయంకాలం దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారి యధ్యక్షతక్రింద తూర్పుగోదావరిజిల్లా సంఘ యాజమాన్యమున కాకినాడ అన్నదానసమాజ భవనంలో బహిరంగసభ జరిగెను. ఈసభలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడెను.

విపరీత వరదలవల్లనూ, వర్షాలవల్లనూ ముంపునష్టం పొందినటువంటివన్నీ, మొదటి పంటకాలంలో మామూలుప్రకారం జరుగు ఉత్పత్తి కాటకము కలిగినటువంటివన్నీ ప్రదేశాలలో రెండవపంట వ్యవసాయానికి తీసివన్నీ వసతుల చేర్పరచవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ధాన్యం ఉత్పత్తి అయ్యే ప్రదేశంలో 164 పౌనుల బస్తా రు. 11/-ల ధరకు తగ్గకుండా (గోనిసంచి ఖరీదుకాక) ప్రభుత్వము వారే కొనుగోలుచేయవలెను. కొనగోలుదారుకి సరఫరా అయ్యే బియ్యం ధర దీనివల్ల చెడిపోకూడదు.

నిర్ణయించబడిన ధరప్రకారం ప్రభుత్వమువారు అమ్మకానికి వచ్చిన సరకంతా కొనవలెను. లేదా, ఉత్పత్తిదారుకాని భూస్వామిగాని ఎక్కడ ఎప్పుడైతే అమ్మకానికి పెట్టునో అప్పుడే లైసెన్సుదారుడ ఆయాప్రదేశాలలో ధాన్యం కొనేటట్టు నిర్బంధించాలి.

ఏవో కొన్ని మిల్లులకే కాక రేషనింగు ప్రవేశపెట్టబడ్డ ప్రదేశాలలోని అన్నిమిల్లులకు ధాన్యం సరఫరా కాబడే సదుపాయము ప్రభుత్వంవారు చెయ్యాలి.

అన్నిమిల్లులను తమ ఆదుపు ఆజ్ఞలలో ఉంచుకొని ఉత్పత్తిదారులకు, ధాన్యం లేక బియ్యం తమ యిష్టంవచ్చిన మిల్లులకు సరఫరాచేయు సదుపాయము ప్రభుత్వము వారొసంగవలెను.

సరకు నమోనా లుంచవలెను. దానికి సంబంధించినట్టు సరఫరాసరకు తణిఖీ చేయుబడవలెను. బట్వాడా గవర్నమెంటు ఏజన్సీద్వారా జరగవలెను. తక్కువపండే ప్రదేశాలలో చేసినట్టే, గ్రేయిను పర్చేసింగు ఆఫీసరు, గ్రేయిను మూవ్‌మెంటు ఆఫీసరు రేషనింగుబియ్యం సప్లయి విషయంలోకూడా సరకునాణ్యము తణిఖీచేసి మరీ విడుదల చేయవలెను. (స్వ. వి.)

గుంటూరు జిల్లా కస్తూరిబా నిధి

అక్టోబరు 23: నిన్న సాయంకాలము గుంటూరుజిల్లా కస్తూరిబాయినిధికి వసూలు చేసిన సేవకుల యొక్కయు, చందాలు విరాళముగా నొసగిన వార్లయొక్కయు సమావేశము జరపబడెను. శ్రీయుతులు సాంబమూర్తిగారు సమావేశమునకు హాజరయ్యారు.

శ్రీయుత నేతి చలపతి రావుగారు (కార్యదర్శి) ఇంతవరకు 46000/- రూపాయలు ఈ నిధికి వసూలైనవని చెప్పారు. నిధికి విరాళములు యిచ్చిన పెద్దలందరికి తమవందనము లర్పించారు. ఈ నిధిని యే విధముగా వినియోగించు విషయమును గూర్చి ఒకసంఘము యేర్పాటు చేయవలెనని కోరారు.

ఈ క్రిందిసంఘము యేర్పాటు చేయబడెను. నడింపల్లి నరసింహారావు, అధ్యక్షులు:- శ్రీ నేతి చలపతిరావు, కార్యదర్శి:- శ్రీ వి. వి. పున్నారావు, కోశాధిపతి:- శ్రీయుతులు యేకా ఆంజనేయులు మోటుపల్లి బాబురావు, షేకు ఇస్మాయిల్ జి. ఆర్ దాస్, టి. దుర్గాంబ, డి. వెంకటరమణమ్మ, పత్తిపాటి లక్ష్మీదేవి.

శ్రీయుత నడింపల్లి నరసింహారావు గారు వచ్చిన పెద్దలకు తేనీటివిందొసంగిరి. (స్వ. వి.)

చెరుకురైతుల విన్నపం

హుజూర్‌నగరపేట, అక్టోబరు 20: స్థానిక చక్కెర ఫ్యాక్టరీకి చెఱుకును సప్లయి చేయవలసిన ప్రదేశమును ప్రభుత్వమువారు, కేన్ కమాండింగ్ ఏరియాగా ప్రకటించి రెండుసంవత్సరములయినది: కొన్నికొన్ని ప్రదేశములనుండి గవాదారి సౌకర్యములు బొత్తిగా లేకపోవుటచే, అట్టిప్రదేశములకు ఈ ప్రకటన మినహాయించవలసినదని ఆ భూములు రైతులు మొన్నటిదినము, ఇచ్చట క్యాంపుచేసియుండు శ్రీ జిల్లా కలెక్టర్ గారిని సందర్శించి, తమ మాగాణి ప్రదేశమును మినహాయించవలయునని ప్రార్థించిరి. అది వీలు కాని చో తమ పొలములయందున తాము చెఱుకును యిచ్చుటకు సిద్ధముగా నున్నామనిరి. శ్రీ కలెక్టర్ గారు సావధాన చిత్తులై రైతులమొర నాలకించి సాధ్యమయినది చేయగలనని తెలిపిరి. స్వ. వి.

నందిగామలో విద్యావారము

నందిగామ, అక్టోబరు 17: నందిగామబోర్డు హైస్కూలులో ఈ పాఠ్యాంశసంఘ సమాదరణమున 9-10-44 నుండి 14-10-44 వరకును విద్యావారము జరిగినది. 11-10-44 న శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు ప్రారంభోపన్యాస మిచ్చిరి.

ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం

ధాన్యంధరసమయిమై తీర్మానం

నిడుబ్రోలు, అక్టోబరు 19: ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘ (గజపర్తి) కార్యవర్గ సమావేశము నిడుబ్రోలు రామానీసు విద్యాలయములో సంఘాధ్యక్షులగు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతక్రింద జరిగెను. ఈసమావేశములో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడెను.

కుసుమధాన్యం బస్తా 1 కి 164 పౌనులు గలది రు 12-0-0 ... యితర రకములు బస్తా 1 కి రు 13-8-0 ధర నిర్ణయించవలయునని ప్రభుత్వము వారిని కోరుచున్నారు.

వ్యవసాయకూలీలకు ధాన్యరూపేణ కూలి యివ్వవలయునని రైతులను కోరుచున్నారు.

ప్రభుత్వఅధికారులు ధాన్యము రిక్విజిషన్ చేయుసమయము మనిషికి 9 బస్తాలు వ్యవసాయఖర్చులు క్రింద 6 బస్తాలు మినహాయించుకొని రిక్విజిషను చేయవలయునని తీర్మానించిరి.

భారతప్రతిష్టంభనా నివారణకు కరువు ఆహారపదార్థముల కొరతకు ప్రజలతో పనిచేయుటకు రాజకీయ ఖయిదీలను కాంగ్రెసువారికి అవకాశము గలుగజేయుటకు వెంటనే ప్రభుత్వము రాజకీయ ఖయిదులను విడుదల చేయవలెను. (స్వ. వి.)

చీరాల రంగువస్త్రముల వర్తకసంఘంవారి కోర్కెలు

అక్టోబరు 21. చీరాల రంగువస్త్రముల సంఘసభ శ్రీ గొల్లపూడి నారాయణశ్రేష్ఠిగారిఅధ్యక్షతను జరిగినది. నిలవసరకు పర్మిట్లకు నిర్మించబడిన కాలవ్యవధి మరియొక 6మాసములకుపొడిగించమనియు, తదుపరి పైసరుకును వాడుకొను వార్లకు చిల్లరవర్తకులు అమ్మచో ఎట్టిచర్య తీసుకొనకుండుటకు ఉత్తరువులు యియుచేయమనియు టెక్స్‌టైల్సు కమీషనరుగారిని కోరిరి.

నిన్న పైవర్తకులందరు శ్రీయుత మద్దుసాంబమూర్తిగారి నాయకత్వమున ఈవూరి టెక్స్‌టైలు ఆఫీసరు పి. వి. సుబ్బయ్య పంతులుగారివద్దకు రాయబారము వెళ్లి పైతీర్మానపు నకళ్లు అందజేసి తమసంఘ యిబ్బందులను దెల్పుకొని తమకు గడువు పొడిగించులాగున అధికారులకు సిఫార్సు చేయమని కోరిరి. అందుకు ఆఫీసరుగారు అందని తమవద్ద నిలవయున్న సరుకుకు లెక్కపంపమనియు అప్పుడు విచారించెదమని చెప్పిరి. (స్వ. వి.)

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 25:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్కు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషినవప్పు డిటో ఆఫీసువెల 59-0-0. 60-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1 కి దెక్కురకం స్టాకుచేయ ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సు తో సహా 143-0-0 పెంకాయ నూనె 38 పౌను గల డబ్బా 1 కి 18-2-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: వెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వ రకం 170-0-0

దక్కెర: కాన్పూరు 51-0-9 51-8-9 బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరధర) 46-0-0 పెట్లాబంగారు తులం 66-0-0. సీమవెండి తులము 100 కి (రెడి) 124-0-0 తులం వెండి 1 కి 1-5-0.

పేల్స్‌టాక్సు, ప్రత్యేకం

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 26-7-0. కొయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-1-3. 40 నెం. కామదేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కొరారి మొదటిరకం (5 పౌ) 19-8-6. 60 నెం కాన్పిన్ (5 పౌ) 19-8-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 35-1-0.

న్యూయార్కు వస్త్రమార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 24:

న్యూయార్కు పర్తి: డిసెంబరు 21.66 / 21.66 జనవరి 21.59 / 21.59 మార్చి 21.73 / 21.73 మే 21.74 / 21.75 జూలై 21.57 / 21.58 అక్టోబరు 20.87 / 20.87 డిసంబరు 20.67 / 20.72 జనవరి 20.55 / 20.55 మార్చి 20.47 / 20.52.

మిడ్లింగ్ హోజరు	22.18
డిసెంబరు (గరిష్టధర)	21.68
(కనిష్టధర)	21.61

డిసంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21 61
నేటి ముగింపు వెల	21.66

అక్టోబరు 25: బొంబాయి ధరలు:

జరిపిన పర్తి నిన్నసాయంత్రం	నేటిఉదయాన్నం	
మార్చి	412-8-0	410-8-0
మే	420-12	419-0
వెండి హోజరు	123-2 0	120 8
.. నెలిక్కెండుబడువాటా	121-2-0	118-12
బంగారు హోజరు	65-11-0	64-4
.. నెలిక్కెండుబడువాటా	64-3-0	63-10
నవరసు	45-8-0	44-8

ధాన్యసేకరణ విధానం

ప్రభుత్వంవారి సరికొత్త వుత్తరువులు

మదరాసు ప్రభుత్వంవారు ధాన్యం జొన్నలు వగైరా ఆహార ధాన్యాల సేకరణ పంపకము గూర్చి యీ నెల 17 వ తేదీన జారీచేసిన ఉత్తరువుల దు యిట్లు గలదు:—

జొత్తిగ లోటు జిల్లాలగు విశాఖపట్నం, విజ్జి, రామ్నాడు, కోయంబతూరు, నీలగిరులందు ది. కనరాయందు రయితులు పండించు వరిధాన్యం జొన్నలు చోళ్లు వగయిరాలు, వారికి ఆహారానికి కూలియిచ్చుటకు విత్తనాలకు కట్టుబడుటకు ఎంతకావాలో అంతమాత్రం వుంచి, మిగిలినది కంట్రక్టు నియమించు ఏజెంటులు జప్తుచేసి తీసుకొనుచూ అందరికి సరిగా పంచుటకై యిప్పుడున్న పంపకం విధానంతోబాటు యీ నియమం కూడ అమలు జరుపుటవసరమయింది. 1943, 44 లో తిరుచునాపల్లిజిల్లాలో గ్రెయిను పర్చేసింగు ఆఫీసరు సరకు సేకరించుట కష్టమయినది కావున, ఆ జిల్లాలో గూడ కలెక్టర్లు నియమించు ఏజెంటులు రయితులవద్ద నిర్బంధంగా జప్తుచేయుట ప్రారంభింతురు.

జొన్నలు వగయిరాలు 10 ఎకరాలు గల రయితు ఎకరానికి 1 మణుసు చొప్పున ప్రభుత్వానికి యిచ్చేటట్లు యింతవరకు ఏర్పాటుగలదు. ఇప్పుడది యీ దిగువరీతి మార్చబడింది.

5 నుండి 10 ఎకరాలు గల రయితువద్ద ఎకరానికి 1 మణుసు, 10 నుండి 15 ఎకరాలు గలవారు ఎకరానికి 2 మణుసులు, నీటిసాగులేని ఎకరానికి ½ మణుసు చొప్పున

15 నుండి 20 ఎకరాలు గలవారివద్ద ఎకరానికి 4 మణుసులు, నీటి సాగులేని ఎకరానికి 1½ మణుసులు.

25 ఎకరాలు మించిన రయితు ఎకరానికి 6 మణుసులు నీటిసాగులేని ఎకరానికి 2 మణుసులు చొప్పున యివ్వాలి.

పైకేటి వనూళ్ళు కర్నూలు, బళ్లారి అనంతపూరు, కడప, నేలం, మధుర, చిత్తూరు, చెంగల్పట్టు, ఉ. ఆర్కాటు జిల్లాలలో అమలు జరుగును. రాగులు, జొన్నలు, చోళ్లు, సజ్జలు, కొర్రలు, వరిగలు యీ ప్రకారం వసూలు చేయబడును. 1353 ఫస్లీలో 1 మ చొప్పున యివ్వని రయితులు 1354 ఫస్లీలో 2 మ చొప్పున యిచ్చుకోవాలన్న నియమం రద్దు చేయబడింది. 1944 జులయి 1 తరువాత వసూలయిన సరకు 1354 ఫస్లీకి పైన వేలిపిన క్రొత్త నియమాల ప్రకారం వసూలైనదిగా లెక్కించబడును. వసూలైన సరకు ఆయా జిల్లాలలో కొరతపడిన ప్రాంతాలకే కలక్టరులు వినియోగింతురు.

అదనపు జిల్లాలగు ఉభయగోదావరి కృష్ణ, గుంటూరు, నెల్లూరు తంజావూరు, దక్షిణ ఆర్కాటులలో జొన్నలు వగయిరా వసూలు నిలిపివేయబడును. ఏజిల్లా ఎంతసరకు ఎగుమతిచేయగలదు, సివిలు సప్లయిను కమిషనరు నిర్ణయించును. కాయధాన్యాల అదనపు సరుకు సేకరించు లోటుప్రాంతాలకు ఎగుమతి చేయు వ్యాపారస్తులు టెండరులపై నిర్ణయించబడుదురు.

FRUTICO EYE DROPS
CURES EYE TROUBLES

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెరుపును తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

సీసా రు. 2-7-0. పో. బా. 543, బొంబాయి.

యేజంట్లు:

సౌత్ యిండియా ఏజన్సీస్, 117, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"వివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యంతనెరసినా సరే, అమాంతాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా దాన్ని వాడబడి పరీక్షచేయబడినది. రంగువేయుటం మాని వెయ్యండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు గంటే పోస్టేజ ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,

286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర

లెప్పర్ క్యూర్ (రిజిష్టర్డు)

నవాబెహమ, దుష్టు, బొర్లి, సుఖరోగాలకు గ్యారంటీ చికిత్స

లక్ష్మీ అండ్ కో., (రిజిష్టర్డు)

H. O. వాల్తేరు, ఆర్. యస్.

బ్రాంచీలు:—గాంధీవరం, బెజవాడ, పో. బా. 137, మద్రాసు.

తమరు పర్సాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 3½ అణాలు.

WILLS's
SCISSORS CIGARETTES

S/147

యుద్ధంలో డన్‌లప్

ప్రాణతుల్యమైన సమాచారంతో

శత్రువులు ఏభాగంలో వున్నారు? వారి సంఖ్య ఎంత? వారికివున్న ఆయుధాలే మిటి? అక్కడ వారు ఏమిచేస్తున్నారు? ప్రతి సైనిక దళాధిపతికిన్నీ ఈ ప్రశ్నలకు ప్రత్యుత్తరాలు ప్రాణతుల్యమైనవి. అందుచేత "రెక్కీ" అనేసాయుధ మోటారు కారు సాహసంతో ముందుకు పోతుంది. పోయి, తెలుసుకోగలిగిన సమాచారాల నన్నింటినీ తెలుసుకొని వస్తుంది. ఈ పనిలో యెల్లప్పుడూ ప్రమాదంవుంది. ఈపని అత్యవసరం కూడా. అయితే, ఈమోటారు వెళ్ళడానికి రోడ్లు అన్నిచోట్లా వుండవు. కాబట్టి, "రెక్కీ" కారు టైర్లు విశేషంగా రాటుపోటులకు ఆగలగాలి. ఈ టైర్లు దారిమధ్య చెడిపోతే, ప్రాణప్రదమైన సమాచారం గతించినదన్నమాట. అగ్రరంగాలలోని పరిస్థితులకు తగినంత బలమైన టైర్లు లభించడం బహుకష్టం. కాని, డన్‌లప్ టైర్లు ఈ అవసరాలను తీరుస్తున్నాయి. ఇకముందు కూడా ఈ అవసరాలను పూర్తిగా తీర్చగలవు. శాంతి సమయంలో ఒక సంవత్సరం కృషి ఫలితంగా తెలిసే విషయం యుద్ధకాలంలో ఒక్కరోజు అనుభవంవల్ల తెలుస్తుంది. యుద్ధపరిస్థితులలో నేర్చుకున్న క్రొత్తసంగతులు మూలంగా, యుద్ధానంతరం డన్‌లప్ టైర్లు ఇంతకు పూర్వం కంటె బలంగా, సురక్షితమైనవిగా, చౌకగా వుండేటట్లు తయారు చెయ్యబడుతాయి.

డన్‌లప్

యుద్ధ, శాంతిసమయాలలో ఎల్లప్పుడు అగ్రస్థానమే

DK 258 TO